ప్రజాశక్తి
మంగళవారం 12 నవంబర్ 2024 8 పేజీలు
గుంటూరు పల్నాడు

జిల్లాకు అరకొర

- రాష్ట్ర బడ్జెట్‌లో స్వల్ప కేటాయింపులు
- గోదావరి-పెన్నా అనుసంధాన ప్రాజెక్టుకు మళ్లీ ఊతం
- కేటాయింపుల్లేని వరికపూడిసెల ప్రాజెక్టు
- ప్రస్తావన లేని గుంటూరు ఛానల్ ఆధునికీకరణ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్మాణ పనులకు కేవలం రూ.కోటి కేటాయించారు. 2022-23లో రూ.10 కోట్ల కేటాయించగా 2023-24లో రూ.20 కోట్ల కేటాయించారు. ఈ ఏడాది రూ.కోటి మాత్రమే కేటాయించడం గమనార్హం. అమరావతి నిర్మాణానికి రూ. 3 వేల కోట్లు కేటాయించారు. హైకోర్టు భవన నిర్మాణాలకు రూ.13 కోట్లు, ఇతర భవనాలకు రూ.12 కోట్లు కేటాయించారు. కృష్ణా డెల్టాకు రూ. 138 కోట్లు కేటాయించగా ఇందులో భూ సేకరణకు రూ.50 కోట్లు కేటాయించారు. అయితే గుంటూరు ఛానల్ ప్రస్తావన లేదు. కృష్ణా డెల్టా భూ సేకరణ అంటే గుంటూరు ఛానల్‌కు కేటాయిస్తారా, గోదావరి 2లో

స్వర్ణాంధ్రకు పునాది బడ్జెట్

దేగల ప్రభాకర్, టిడిపి గుంటూరు నగర అధ్యక్షులు

స్వర్ణాంధ్రప్రదేశ్ స్థాపనకు ఈ బడ్జెట్ పునాది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలకు అద్దం పట్టే విధంగా ఉంది. అభివృద్ధి, సంక్షేమానికి ప్రతిబింబంగా ఈ బడ్జెట్ ఉంది.సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా మరో రెండు పథకాలైన అమ్మఒడి, ఉచిత బస్సు పథకానికి ఈ బడ్జెట్లో నిధులు కేటాయించడం సంతోషకరం. రాష్ట్రాన్ని అన్నపూర్ణగా మార్చేందుకు నీటిపారుదుల శాఖకు గత ప్రభుత్వం కంటే రెండు రెట్లు అదనపు నిధులు కేటాయించడం రైతుల్లో ఆనందాన్ని నింపుతుంది. జగన్ పాలన విధ్వంసం నుంచి స్వర్ణాంధ్ర సాధన దిశగా ఏపీ బడ్జెట్ ఉంది. జగన్ రాష్ట్రాన్ని అప్పుల్లో నుంచి బాధ్యత రాహిత్యంగా మొహం చాటేశారు.

అవసరమైన కేటాయింపులు లేవు

జంగాల అజయ్‌కుమార్, సిపిఐ గుంటూరు జిల్లా కార్యదర్శి

రాష్ట్ర బడ్జెట్ మొత్తంగా అవగాహన రహితమైన బడ్జెట్. ప్రజలకు అవసరమైన రంగాల్లో కేటాయి ంపుల్లో శ్రద్ధ లేదు. రైతులు, కార్మికులకు ఉపయోగం లేదు. రూ.2.94 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ద్రవ్య లోటు రూ.68,742.65 కోట్లు, రెవెన్యూ లోటు 34,712.82 కోట్లుగా చూపారు. ఈ వ్యత్యాసం ఎలా పూడుస్తారనే ప్రస్తాన నామమాత్రంగా కూడా లేదు. ప్రస్తుతం ఆర్థిక భారాలతో ప్రజలు అతలాకుతలం అవుతున్న ఈ దశలో విద్యుత్ భారాలను నివారించటానికి కావాల్సిన నిధులు నామమాత్రంగా కూడా లేవు. ఉన్నత విద్యకు ప్రాధాన్యత లేదు. కౌలు రైతులను ఆదుకోవటానికి కేటాయింపులు లేవు. రైతు వ్యతిరేకతను ఈ బడ్జెట్ చూపుతోంది. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా సూపర్-6 పథకాలకు గ్యారెంటీ ఇచ్చే విధంగా బడ్జెట్ లేదు. మహిళలకు రూ.నెలకు 1500లు, యువతకు ఉపాధికి, రైతులను ఆదుకోవటానికి, భవన నిర్మాణ సంక్షేమ బోర్డుకు కేటాయింపులు లేవు.

హామీల అమలు లేని బడ్జెట్

పాశం రామారావు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి

రాష్ట్ర బడ్జెట్ ఆత్మస్తుతి పరనిందలా ఉంది. ప్రస్తుత ముఖ్యమంత్రిని కీర్తించడం, గత ప్రభుత్వాన్ని విమర్శించడం తప్ప కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలు ఎప్పటి నుండి అమలు చేస్తారో స్పష్టత లేదు. దళితులు, గిరిజనులు, మైనార్టీలు, మహిళల సంక్షేమానికి కేటాయింపులు నామమాత్రమే. సబ్‌ప్లాన్ ద్వారా దళితుల సంక్షేమానికి గిరిజనుల సంక్షేమానికి వారి జనాభా ప్రాతిపదికన బడ్జెట్‌లో నిధులు కేటాయింపులు లేవు. అంగన్‌వాడీ, ఇతర స్కీమ్ వర్కర్స్‌కు వేతనబకాయిలు, వారి జీతాల పెంపుదలకు నిధుల కేటాయింపు లేదు. గుంటూరు ఛానల్ పొడిగింపు, నల్లమడ అధునీకరణ, పెదవడ్లపూడి హైలెవెల్ ఛానల్ పొడిగింపు తదితర ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు అంశంలో స్పష్టత లేదు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల అమలుపైనా స్పష్టతలేదు. విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని వాగ్దానం చేసి, సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజలపై వేస్తున్న భారాల ప్రస్తావన లేకపోవడం దారుణం. మొత్తంగా బడ్జెట్‌ను పరిశీలిస్తే ప్రజల సంక్షేమాన్ని, రాష్ట్ర అభివృద్ధిని విస్మరించినట్లుగా వుంది.

వెనకబడిన పల్నాడుకు నిధులేవీ?

గుంటూరు విజయ్‌కుమార్, సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి

పల్నాడును సస్యశ్యామలం చేసే వరికపూడిసెలకు నిధులు కేటాయించకపోవడం దారుణం. వెనుకబడిన పల్నాడు జిల్లాకు ప్రత్యేక కేటాయింపులూ లేవు. ప్రజలకు సూపర్‌సిక్స్ పేరిట ఇచ్చిన వాగ్దానాలకు ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు ఎక్కడ పొంతన లేదు. ఎన్నికల హామీలకు అనుగుణంగా ముందుకు వెళుతున్నట్టు బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక శాఖ మంత్రి ఎలా మాట్లాడారో తెలియాల్సి ఉందన్నారు. సూపర్ సిక్స్ పేరిట ఇచ్చిన హామీలలో 5 నగదు బదిలీ పథకాలు ఉన్నాయి. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకాన్ని మినహాయిస్తే తల్లికి వందనం, మహిళలకు ప్రతినెలా భృతి, యువతకు నిరుద్యోగ భృతి, రైతులకు ఏటా ఆర్థిక సాయం, ఏడాదికి ఉచితంగా 3 వంట గ్యాస్ సిలిండర్లు వంటి హామీలు ఇందులో ఉన్నాయి.

ప్రజలకు ఉపయోగం లేదు

చిలకా విజయ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు.

ఇది తూతూ మంత్రం బడ్జెట్. ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదు. సూపర్ సిక్స్ ఎన్నికల్లో కూటమి ఇచ్చిన పెద్ద హామీ. కానీ ఈ పథకాల అమలుకు ప్రస్తుత బడ్జెట్‌లో తగిన నిధులు నిధులు కేటాయించలేదు. ఆ హామీలకు స్వస్థి పలుకుతారా..? అమరావతికి ఇచ్చిన నిధులు అప్పా..? గ్రాంటా..? ప్రకటించాలి. దళితులు, గిరిజనుల సంక్షేమానికి నిధులు లేవు.

ధర్నాలో పాల్గొన్న సిపిఎం గుంటూరు నగర కార్యదర్శి కె నళినీకాంత్, నాయకులు తదితరులు

ప్రజలపై భారాలు తగ్గించాలి

కలెక్టరేట్ ఎదుట సిపిఎం ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్నికల్లో టిడిపి ఇచ్చిన వాగ్దానం మేరకు విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై వేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని సిపిఎం గుంటూరు నగర కార్యదర్శి కె.నళినీకాంత్ డిమాండ్ చేశారు. అడ్డగోలుగా భారాలు వేస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కలెక్టరేట్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేశారు. నగర నాయకులు బి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ధర్నాలో నళినీకాంత్ మాట్లాడుతూ పెరిగిన నిత్యావసరాలు, పెట్రోలు, డీజిల్ ధరల భారంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఉపాధి సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. అయినా కేంద్రంలో బిజెపి ప్రభుత్వంలో కనీసం చలనం లేదని విమర్శించారు. రాష్ట్ర 2లో

అధ్వాన పారిశుధ్యం.. ఆస్పత్రులకు జనం..

కోకొల్లలుగా జ్వర పీడితులు - 200 ఓపీలో 150 మందికి జ్వరాలే - పగలే దోమల స్వైరవిహారం

ప్రజాశక్తి - వినుకొండ

దోమల దాడికి జనం వ్యాధుల బారిన పడుతున్నారు. వినుకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని గ్రామాల్లో అధ్వానంగా మారిన పారిశుధ్యం ఇందకు కారణమవుతోంది. ఇటీవల వర్షాలకు పారిశుధ్యం మరింత క్షీణించగా దోమలు ఉధృతి పెరిగి సీజనల్ జ్వరాలతో ప్రజలు మంచం పట్టారు. ఏ ఆసుపత్రిలో చూసిన డెంగీ లక్షణాలతో అల్లాడుతున్న వారే. చిన్నారులూ అధిక సంఖ్యలో జ్వర పీడితులవు తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెంగీకి సరైన వైద్యం అందకపోవడంతో జ్వర పీడితులంతా ప్రైవేటు ఆస్పత్రుల బాటపడుతున్నారు. వీరి భయాన్ని ఆసరా చేసుకుని 2లో

గ్రామాల్లోని ఇళ్ల మధ్య దుస్థితి..



జ్వరాల బారిన పడిన పిల్లలతో ఆస్పత్రుల్లో నిరీక్షిస్తున్న తల్లులు

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి- వెల్దుర్తి

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకుంటే నివారణ సులభమని శ్రీకృష్ణ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ గుర్రం రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కల్లకుంటలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచివాడ పోసిన నీరు తాగాలని చెప్పారు. పొలాల్లో మందులు పిచికారి చేసేటప్పుడు ముక్కు నోటికి మాస్కు ధరించాలని, చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కున్న తర్వాతే అన్నం తినాలని సూచించారుర. మద్యం, ధూమపానం, పొగాకు నమలటం వంటి దురాలవాట్లుకు దూరంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా 360 మందికి ఊపిరితిత్తులు, గుండె, గ్యాస్, సమస్యలపై పరీక్షలు చేసి మందులిచ్చారు. ఈసీజీ, షుగర్, రక్తపరీక్షలు నిర్వహించారు.

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కోటప్పకొండపై వాటర్ ప్లాంట్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కార్తీక మాసం సందర్భంగా కోటప్పకొండ ఆలయ సందర్శనకు వచ్చేవారికి ఇబ్బందులేమీ లేకుండా చర్యలు చేపట్టాలని ఆలయ అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు సూచించారు. ఆలయాన్ని సోమవారం సందర్శించిన ఆయన సందర్శకుల కోసం దివిస్ లేబరేటరీ లిమిటెడ్ సంస్థ ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంటును ప్రారంభించారు. టిడిపి నాయకులు జి.అంకమ్మ చౌదరి, మాజీ ఎంపిపి కె.కోటిసుబ్బారావు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

కర్రసాము పోటీల్లో సెయింట్ ఆన్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు, టిజెపిఎస్ కాలేజిలో ఆంధ్రప్రదేశ్ శిలంబం అసోసియేషన్ నిర్వహించిన సౌత్‌జోన్ కర్రసాము పోటీల్లో సెయింట్ ఆన్స విద్యార్థులు రజత, కాంస్య పతకాలు సాధించారని ప్రిన్సిపాల్ సంధ్య తెలిపారు. సోమవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో పతకాలు పొందిన యం.లక్ష్మీప్రసన్న, ఎల్.రజిత, టి.సుమతి, సిహెచ్.దేవరాజరాణి, యం.ప్రవణ్యను, అలాగే ఫిజికల్ డైరెక్టర్ జి.బాలశౌరెడ్డి, కె.సుస్మిత, కర్రసాము కోచ్ కె.వెంకట్‌ను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

అసంపూర్తి నిర్మాణాలతో యనమదల లే అవుట్ లో

మొత్తం లేఔట్లు	14
మొత్తం ప్లాట్లు	1337
మంజూరైన ఇళ్లు	1246
నిర్మాణం ప్రారంభం కానివి	250
పునాదులు తీసినవి	171
పునాది స్థాయిలో	433
లెంటెల్ లెవల్	136
స్లాబ్ స్థాయి	32
నిర్మాణం పూర్తైనవి	227

ఇళ్ల నిర్మాణానికి సవాలక్ష సవాళ్లు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

గత ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో గృహ నిర్మాణం అడుగు ముందుకు పడడం లేదు. నిర్మాణాల వెనకపట్టుకు కారణాలు అనేకం ఉన్నా అందులో ప్రధానంగా లే అవుట్లు గ్రామాలకు దూరంగా ఉండడం, రాకపోకలకు రహదారి సదుపాయాలు లేకపోవడం, లే అవుట్ల వద్ద మౌలిక వసతుల లేమి, ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక ప్రోత్సాహకం రూ.1.80 లక్షలు సరిపడకపోవడం వంటివి కనిపిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో మూడో ఆప్షన్ కింద ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని కొంతమంది లబ్ధిదార్లు కోరినా అదికూడా గాడిన పడలేదు. దీంతో మండలంలోని పలు లే అవుట్లలో ఎక్కడ వేసిన గొగళి అక్కడే అన్నట్లుగా పరిస్థితి తయారైంది.

ప్రస్తుత ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాజ్ యోజన (పిఎంఎవై) పథకం కింద గృహ నిర్మాణంపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయించాలని అధికారులకు ఆదేశాలు వచ్చాయి. దీంతో వారు ఆయా లేఅవుట్లను సందర్శించి నిర్మాణాల్లో పురోగతి కోసం సమీక్షిస్తున్నారు. ఇందులో భాగంగా లబ్ధిదారులకు ఇప్పటికే ఇస్తున్న రూ.1.80 ప్రోత్సాహకానికి తోడు స్వయం సహాయక సంఘాల ద్వారా కూడా రుణ సాయాన్ని పెంచాలని నిర్ణయించారు. గత ప్రభుత్వ హయాంలో రూ.30 వేలు ఇస్తామని ప్రకటించగా ప్రస్తుతం రూ.లక్ష వరకూ ఇప్పించాలని ప్రకటించారు.

మండలంలోని తుమ్మలపాలెం, నడింపాలెం, యనమదల, వంగిపురం, తిక్కిరెడ్డిపాలెం, కొత్తమల్లయ్యపాలెం గ్రామాల లే అవుట్లు ఊళ్లకు దూరంగా ఉండడంతో నిర్మాణానికి లబ్ధిధార్లు వెనుకంజ వేస్తున్నారు. దీనికితోడు ఇసుక కొరత, నిర్మాణ సామగ్రి ధరలు పెరగడంతో నిర్మాణం కష్టమని భావిస్తున్నారు. ఇళ్లు లేని వారు అద్దెలకైనా ఉంటున్నారుగాని సొంతింటి నిర్మాణానికి మాత్రం ఆసక్తిగా లేరు. అయినా వీరిని ఎలాగైనా ఇంటి నిర్మాణానికి సంసిద్ధం చేయాలని లక్ష్యం పెట్టుకుని అధికారులు ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకుని సొంతిటిని నిర్మించుకోవాలని గృహ నిర్మాణ ఎఇ వీరాంజనేయులు సూచిస్తున్నారు.

యనమదల గ్రామ లే అవుట్ మార్గంలో దుస్థితి

పేద విద్యార్థుల కోసం బిగ్ హెల్ప్

ప్రజాశక్తి- మాచర్ల

మాట్లాడుతున్న చాంద్ పాషా

ప్రతిభ ఉన్న నిరుపేద విద్యార్థులు ఆర్థిక కారణాలతో చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతోనే బిగ్ హెల్ప్ సంస్థను స్థాపించామని వ్యవస్థాపక చైర్మన్ షేక్ చాంద్‌పాషా అన్నారు. పట్టణంలోని పిడబ్ల్యూడి కాలనీలో గల జెడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలో సంస్థ సహాయంతో నిర్మించిన ఆడిటోరియంను ఆయన సోమవారం ప్రారంభించి మాట్లాడారు. సాయం పొందిన వారి విజయమే తమ విజయమని, వారు ఉన్నత స్థాయికి ఎదిగి సేవలను మరింత విస్తరించటానికి దోహదపడాలని ఆకాంక్షించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఇఒ కాంతారావు మాట్లాడుతూ బిగ్ హెల్ప్ సంస్థ తెలంగాణ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వేలాది నిరుపేద విద్యార్థులకు చేయూతనిస్తోందని చెప్పారు. సేవా సంస్థ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాటి భాస్కర్‌బాబు మాట్లాడుతూ మూడు రాష్ట్రాల్లో 500 పాఠశాలలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వంచామన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఏటా రూ.5 వేలు చొప్పున ఆరేళ్ల పాటు రూ.30 వేలు సాయం అందిస్తామన్నారు. కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం రామారావు అధ్యక్షత వహించగా తొలుత మౌలాన అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ రామకోటయ్య, ట్రస్టీలు ఎం.సరోజిని, పి.మల్లేష్, కె.శంకరయ్య, బాలిక పాఠశాల హెచ్ఎం షకీనా, రోటరీ క్లబ్ అధ్యక్షులు కృష్ణకుమారి, సెక్రటరీ సురేఖ, లక్ష్మీ, నాగూర్‌వలి, తుమ్మల ప్రసాద్, రాధ పాల్గొన్నారు.

జిల్లాకు అరకొర

(మొదటి పేజీ తరువాయి)

పెన్నా అనుసంధానం పథకంలో భాగంగా భూసేకరణకు వినియోగిస్తారా? అనేది స్పష్టతివ్వలేదు. పల్నాడు జిల్లాలో వరికపూడిసెలకు కేటాయింపులు లేవు. నల్లమడ డ్రెయిన్ ఆధునికీకరణ, పెదవడ్లమూడి హైలెవెల్ ఛానల్ పొడిగింపు పనులకు ప్రాధాన్యం లేదు. రాజధాని గ్రామాల్లో రైతులకు పాత బకాయిలు, ఈఏడాది చెల్లించాల్సిన పింఛన్లకు రూ.400 కోట్లు కేటాయించారు. ఇప్పటికే ఈ చెల్లింపులు జరిగాయి. గుంటూరు నగర సుస్థిర అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని బడ్జెట్‌లో పేర్కొన్నారు. అయితే గుంటూరులో నిలిచిపోయిన భూగర్భ డ్రెయినేజి పనులకు సంబంధించి ప్రతిపాదనలేమీ లేవు. గ్రామీణ రహదారులకు జిల్లాకు దాదాపు రూ.200 కోట్లు కేటాయించారు. గోదావరి-పెన్నా నదుల అనుసంధానం మొదటి దశ పనులు త్వరలో చేపడతామని బడ్జెట్‌లో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.6020.15 కోట్లుగా చెప్పారు. గోదావరి నీటిని సాగర్ ఆయకట్టుకు తీసుకువచ్చేందుకు వీలుగా 2018లో చేపట్టిన ప్రతిపాదనలు మళ్లీ తెరపైకి వచ్చాయి. గత ఐదేళ్లుగా ఈప్రాజెక్టు ముందుకు సాగలేదు.

ఇదిలా ఉండగా అన్నదాత సుఖీభవలో కూడా భారీగా కోతలు విధించారు. గత ప్రభుత్వం రైతు భరోసా కింద రాష్ట్రం రూ.7500, కేంద్రం రూ.6000 ఇవ్వగా టిడిపి ప్రభుత్వం ఒక్కో రైతుకు రూ.20 వేలు ఇస్తామని ప్రకటించింది. ఇందులో కేంద్రం రూ.6 వేలు కాగా రాష్ట్రం రూ.14 వేలు కేటాయించాల్సి ఉండగా బడ్జెట్‌లో తక్కువగా చూపడం కూడా రైతులందరికీ ఈపథకం అందందని స్పష్టమైంది. భూమి ఉంటే సరిపోదని, పంట సాగు చేసిన వారికే ఇస్తారని అధికారులు చెబుతున్నారు. తల్లికి వందనం పథకంపై కూడా స్పష్టత రాలేదు. ఇంకా మార్గదర్శకాలు రాలేదని బడ్జెట్‌లో కూడా ఈ ప్రస్తావన లేదు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఈ మేరకు కేటాయించలేదు.

అధ్వాన పారిశుధ్యం.. ఆస్పత్రులకు జనం..

(మొదటి పేజీ తరువాయి)

ఆస్పత్రులు వేలకువేలు దండుకుంటున్నాయి. చిన్నారులకు రక్త పరీక్షలు చేసి రక్త కణాలు తగ్గుతున్నాయని, ఇవి డెంగీ లక్షణాలు అంటూ ఆసుపత్రిలో రోజుల తరబడి ఇన్‌పేషెంట్‌గా ఉంచి రూ.లక్షల వసూలు చేస్తున్న సందర్భాలూ లేకపోలేదు. వినుకొండ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రతిరోజూ 200 ఓపీ నమోదవుతుండగా వీరిలో 150పైగా జ్వర పీడితలేనని వైద్యులు చెబుతున్నారు. వినకొండలో ఏ ప్రైవేటు ఆసుపత్రిని చూసినా డెంగీ లక్షణాలతో బాధపడే వారే ఉంటున్నారు.

స్వచ్ఛతా హీ సేవ పేరుతో ప్రభుత్వం, అధికారులు పారిశుధ్య జపం చేస్తున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఎక్కడ చూసినా వ్యర్థాలు, చెత్త పేరుకుపోయి దర్శనమిస్తోంది. మురుగునీరు రోడ్లపై నిలుస్తోంది. ఏ గ్రామం చూసినా పాచిపోయిన నీటి కుంటలు, రహదారిపై మురుగు నీటితో పగలే దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఎక్కడ చూసిన డ్రెయినేజీ పారుదల లేక మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ దుర్గంధం వెదజల్లుతోంది. ఇంటిటింకీ వైద్య పరీక్షలు చేస్తామంటున్నా అదీ జరగడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

ప్రజలపై భారాలు తగ్గించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ప్రకటించిన ఉచిత ఇసుక, ఉచిత 3 సిలిండర్ల గ్యాస్ పథకాలు ఆచరణలో తుస్ అనిపించాయని విమర్శించారు. ఉచిత ఇసుక దొరకట్లేదని, 48 గంటల్లో గ్యాస్ డబ్బులు బ్యాంక్ అకౌంట్‌లో పడట్లేదని తెలిపారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అవ్వక విద్యార్థులను కాలేజీ యాజమాన్యాలు ఇబ్బందులు పెడుతున్నాయని తెలిపారు. సూపర్-6 పథకాలు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్.అరుణ మాట్లాడుతూ మహిళలు, బాలికలపై లైంగిక వేధింపులు, హత్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, ఈ విషసంస్కృతిని నియంత్రించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్ట చర్యలు చేపట్టాలని కోరారు. ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు పాల్గొని సంఘీభావం తెలిపారు. నాయకులు ఎంఎ చిష్టి, కె.శ్రీనివాసరావు, బి.ముత్యాలరావు, జి.రమణ, షేక్ ఖాశిం షహీద్, షేక్ ఖాశింవలి, ఎస్.కార్తీక్, ఆది నికల్సన్, జి.శంకరావు, షేక్ అబ్దుల్‌సలీం, షేక్ బాష, ఎ.కళ్యాణి పాల్గొన్నారు.

కందుల కొనుగోలు సొమ్ము అడిగినందుకు ఘర్షణ

కర్రలతో దాడి - భార్యాభర్తలకు గాయాలు - పరస్పరం కేసులు

ప్రజాశక్తి - దుర్గి

మండల పరిధిలోని ముటుకూరు గ్రామానికి చెందిన గోపవరపు రాజేష్ తేరాల గ్రామానికి చెందిన చావకాల సాయి కృష్ణ వద్ద గతంలో కందులు కొనుగోలు చేశారు. వీరిద్దరి మధ్య డబ్బుల విషయంలో గొడవ వచ్చింది. ఆదివారం ఉదయం చవకాల ఈశ్వరమ్మ చమకాల సాయి బాలకృష్ణ, గోపవరపు రాజేష్ ఇంటి వద్దకు వెళ్లి తమకు ఇంకా డబ్బులు రావాల్సి ఉందని డబ్బులు ఇవ్వాలని అడిగారు. ఇరువురు మధ్య మాట పెరిగి చేతులు కలిశాయి. రాత్రి పది గంటల సమయంలో చమకాల సాయి బాలకృష్ణ తనను రాజేష్ కొట్టాడని మాచర్ల ప్రభుత్వ వైద్యశాలలు చికిత్స చేయించుకుంటూ స్థానిక స్టేషన్‌కు ఫిర్యాదు చేశాడు. అనంతరం అర్ధరాత్రి తర్వాత తన తమ్ముడిని కొట్టారని చమకాల సాయిబాబా, నాగబ్రహ్మాలు రాజేష్ ఇంటికి వెళ్లి కారం కొట్టి, కర్రలతో దాడి చేశారు. ఈ సంఘటనలు రాజేష్ తలకు చేతికి తీవ్ర గాయాలు కాగా అడ్డం వెళ్లిన రాజేష్ భార్య మానసకు గాయాలయ్యాయి. క్షతగాత్రలను మాచర్ల నుంచి గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఎస్సై సుధీర్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి తెనాలి వారి కోర్టులో

E.P. NO. 43/23 IN O.S. 182/2011

Between :

1) ముక్కాల మునయ్య
2) ముక్కాల కోటేశ్వరరావు ... డిహెచ్‌ఆర్‌లు

వర్సెస్

1) కొల్లి బ్రహ్మానందంరెడ్డి
2) మాగంటి సుధాకర్ ... జెడిఆర్‌లు

టు,
మాగంటి సుధాకర్ (2వ జెడిఆర్), తండ్రి : శోభనాద్రి, డోర్ నెం. 5-5-2-28, 6/15 బ్రాడీపేట, గుంటూరు.

పై నెంబరు ఇ.పి.లో 2వ జెడిఆర్ అయిన వీకు ఆర్డరు 21 రూల్ 34 ప్రకారం శ్రీ కోర్టుద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకోక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 25-11-2024 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల శ్రీ కోర్టువారిచే మీ పరోక్షముగా విచారించి తీర్మానించ బడునని యిందుమూలంగా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 25-11-2024

ఇట్లు
మాదినేని రామ్‌ప్రసాద్,
డిహెచ్‌ఆర్‌ల తరపు న్యాయవాది,
సెల్ : 9246469955.

ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

మా క్లయింట్ అయిన గుండా లక్ష్మీనారాయణ గారి దత్తు కుమారుడు కొండలరావు గారి వలన సమాచారం పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా దిగువ షెడ్యూలు దాఖల అస్థిని మా క్లయింట్ గుండా వీరయ్య గారి కుమారులు 1) సత్యనారాయణ, 2) గిరిబాబు, 3) సురేష్ గార్ల వలన 53-5 చ.గ స్థలమును 22-05-2008 వ తేదీన 6774/2008 డాక్యుమెంట్లు ద్వారా నరసరావుపేట సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయంలో విక్రయం చేసినారు. పైన తెలిపిన దస్తావేజు యొక్క లింకు దస్తావేజులు అయిన 4660/2000 నరసరావుపేట సబ్ రిజిస్టర్ వారి కార్యాలయంలో పార్టీషన్ దస్తావేజును మా క్లైంట్ అయిన గుండా కొండలరావు ది.3-11-2024న పాతూరు ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నుండి పల్నాడు రోడ్డులోని జిరాక్స్ షాపుకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మార్గం మధ్యలో సదరు డాక్యుమెంట్లు ఉన్న కవర్ ఎక్కడో పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. సదరు పైన తెలిపిన దస్తావేజులు ఎవరికైనా దొరికిన ఎడల నాకు కానీ నా క్లయింట్ కు కానీ అందజేయవలసిందిగా కోరడమైనది. మరియు పైన తెలిపిన దస్తావేజుపై మరియు లింకు డాక్యుమెంట్ పైన జరిగిన లావాదేవీలు లేదా ఎటువంటి రుణములు లేవని ఎవరికి ఎటువంటి అన్యాక్రాంతం చేయలేదని తెలియజేయడమైనది. మరియు పైన తెలిపిన డాక్యుమెంట్స్ పై ఎవరికైనా అభ్యంతరం ఉంటే తెలియజేయగలరు.

ఇట్లు
Muppalla Ravi kanth, B.Com, BL
S.Ramahanumanth Reddy, B.Com, LLB
Advocates, NARASARAOPET,
PALNADU DIST. Pin:522601

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

ఇ- ప్రొక్యూర్‌మెంట్ షార్టు టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. నెం. 2041/1/2024/ఇ1 **ది. 11-11-2024**
నిట్ నెం.31/జే.టి.ఓ./2024-25

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ - సాధారణ నిధుల క్రింద ఈ దిగువ ఉదహరించిన పనులకు గాను ఇ- ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు పిలువబడినది.

మొత్తము పనులు : 05 **అంచనా వ్యయము : రూ.34.70 లక్షలు**

1) టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన ప్రారంభతేది : ది.12-11-2024 ఉదయం గం॥ 11-00 ని.ల నుండి
2) టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన చివరి తేది : ది.15-11-2024 ఉదయం గం॥ 11-00 ని.ల వరకు
3) ప్రైస్‌బిడ్ తెరుచు తేది : ది.15-11-2024 మధ్యాహ్నం గం॥ 02-00 ని.లకు

మిగతా వివరములకు ఇ- ప్రొక్యూర్‌మెంట్ http://www.apeprocurement.gov.in వెబ్‌సైట్ చూగలరు.

కమీషనర్,
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ.

పురపాలక సంఘ కార్యాలయము, పొన్నూరు

వేలం ప్రకటన

ఆర్. ఓ. సి. నెం:39/2020/ఏ1 **తేదీ: 11-11-2024.**

తేదీ:11-11-2024న వాయిదా పడిన పొన్నూరు పురపాలక సంఘ పరిధిలోని కొప్పాక వెంకయ్య కూరగాయల మార్కెట్ ఎదురుగా నిర్మించబడిన రేకుల షెడ్ షాప్ రూమ్ - 1ఏ ను '3' సం॥ల కాలమునకు లీజుకు ఇచ్చుటకు గాను తిరిగి తేదీ: 18-11-2024న సోమవారం ఉదయం 11:00 గం. లకు పురపాలక సంఘ కార్యాలయము నందు బహిరంగ వేలము నిర్వహించబడును.

సదరు బహిరంగ వేలములో పాల్గొనదలచినవారు సదరు పాట ధరావత్తు నిమిత్తం రూ.50,000/- నగదు మున్సిపల్ ఖజానాకు చెల్లించవలెను. రూ.2,00,000/- లు విలువగల సాల్వెన్సీ సర్టిఫికేట్‌ను పాటకు ముందు సమర్పించవలెను. సాల్వెన్సీ సర్టిఫికేట్ లేనిచో రూ.2,00,000/- నగదు పాట జరుగు సమయములో మున్సిపల్ ఖజానాకు జమచేయవలెను మరియు సదరు సాల్వెన్సీ ఆస్థి అన్యాక్రాంతం కాలేదని ఇ.సి సర్టిఫికేట్ సమర్పించవలెను. హెచ్చు పాట దారుడు '3' నెలల అద్దెని అడ్వాన్స్ గా చెల్లించి రిజిస్టర్ లీజు అగ్రిమెంట్ ఈ కార్యాలయమునకు సమర్పించవలెను సదరు షాప్ రూమ్-1ఏ ప్రస్తుతం ఉన్న స్థితిలోనే బహిరంగ వేలము నిర్వహించబడును. పురపాలక సంఘం వారి అనుమతితో మీ సొంత ఖర్చులతో మాత్రమే మరమత్తులు చేయించుకొనవలెను. భవనము లీజు కాలము పూర్తి అయిన తదుపరి యధాస్థితిలో తిరిగి పురపాలక సంఘమునకు అప్పగించవలెను. ప్రతి నెలసరి అద్దెతో పాటు అమలులో ఉన్న శాతం ప్రకారము (ప్రభుత్వం వారు నిర్ణయించిన) సర్వీసు టాక్స్ చెల్లించవలెను.

లీజు షరతుల పూర్తి వివరముల కొరకు కార్యాలయము పని వేళలో అడిగి తెలుసుకొనవచ్చును. హెచ్చు పాట ఆమోదించుటకు గాను లేదా నిరాకరించుటకు గాను గౌ॥ కౌన్సిల్ వారికి పూర్తి అధికారము కలదని తెలియజేయడమైనది.

సం/- కమిషనరు,
పొన్నూరు పురపాలక సంఘం.

పురపాలక సంఘ కార్యాలయము, పొన్నూరు.

వేలం ప్రకటన

ఆర్. ఓ. సి. నెం:977/2001/ఏ1 **తేదీ: 11-11-2024.**

తేదీ:11-11-2024న వాయిదా పడిన పొన్నూరు పురపాలక సంఘ పరిధిలోని 21వ వార్డు లోని మున్సిపల్ ఫంక్షన్ హాల్ ను మరియు సమీపమున గల మున్సిపల్ ఖాళీ స్థలము విస్తీర్ణము 400 చ॥ గ॥ ను పార్కింగ్ నిమిత్తం '3' సం॥ల కాలమునకు లీజుకు ఇచ్చుటకు గాను తిరిగి తేదీ: 18-11-2024న సోమవారం ఉదయం 11:00 గం. లకు పురపాలక సంఘ కార్యాలయము నందు బహిరంగ వేలము నిర్వహించబడును.

సదరు బహిరంగ వేలములో పాల్గొనదలచినవారు సదరు పాట ధరావత్తు నిమిత్తం రూ.2,00,000/- నగదు మున్సిపల్ ఖజానాకు చెల్లించవలెను. రూ.5,00,000/- లు విలువగల సాల్వెన్సీ సర్టిఫికేట్ ను పాటకు ముందు సమర్పించవలెను. సాల్వెన్సీ సర్టిఫికేట్ లేనిచో రూ.5,00,000/- నగదు పాట జరుగు సమయములో మున్సిపల్ ఖజానాకు జమచేయవలెను మరియు సదరు సాల్వెన్సీ ఆస్థి అన్యాక్రాంతం కాలేదని ఇ.సి సర్టిఫికేట్ సమర్పించవలేను. హెచ్చు పాట దారుడు '3' నెలల అద్దెని అడ్వాన్స్ గా చెల్లించి రిజిస్టర్ లీజు అగ్రిమెంట్ ఈ కార్యాలయమునకు సమర్పించవలెను మున్సిపల్ ఫంక్షన్ హాల్ ప్రస్తుతం ఉన్న స్థితిలోనే బహిరంగ వేలము నిర్వహించబడును. పురపాలక సంఘం వారి అనుమతితో మీ సొంత ఖర్చులతో మాత్రమే మరమత్తులు చేయించుకొనవలెను. భవనము లీజు కాలము పూర్తి అయిన తదుపరి యధాస్థితిలో తిరిగి పురపాలక సంఘమునకు అప్పగించవలెను. ప్రతి నెలసరి అద్దెతో పాటు అమలులో ఉన్న శాతం ప్రకారము (ప్రభుత్వం వారు నిర్ణయించిన) సర్వీసు టాక్స్ చెల్లించవలెను.

లీజు షరతుల పూర్తి వివరముల కొరకు కార్యాలయము పని వేళలో అడిగి తెలుసుకొనవచ్చును. హెచ్చు పాట ఆమోదించుటకు గాను లేదా నిరాకరించుటకు గాను గౌ॥ కౌన్సిల్ వారికి పూర్తి అధికారము కలదని తెలియజేయడమైనది.

సం/- కమిషనరు,
పొన్నూరు పురపాలక సంఘం.

మహారాజశ్రీ గురజాల సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P. 24/2023 OS No. 256/2018

బిట్వీన్ :
కట్టమూరి కోటేశ్వరరావు .... పిటీషనర్ / డిహెచ్‌ఆర్
మరియు
మోటమర్రి నరసింహారావు ... రెస్పాండెంట్ / జెడిఆర్

నోటీసు

జెడిఆర్ : మోటమర్రి నరసింహారావు, తండ్రి : సాంబశివరావు, డోర్ నెం. 8-43, వైఎస్ఆర్ పార్టీ ఆఫీసు వద్ద, పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.

పై నెంబరు కేసులో ఇ.పి. పరిహారములను కోరుతూ పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు కేసు వాయిదా ది. 10-12-2024న కలదు. సదరు వాయిదాకు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(బై ఆర్డర్ ఆఫ్ కోర్ట్)

వాయిదా : 10-12-2024

డి.చెన్నయ్య, బి.ఎ., బి.ఎల్.,
అడ్వకేట్,
పిడుగురాళ్ళ.

నోటీసు

మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

ఐ.ఎ.నెం.1/2024 మరియు ఎ.యస్.నెం.184/2024

బిట్వీన్:
పచ్చా వెంకట సుబ్బయ్య ...పిటీషనరు/ అప్పీలెంటు
మరియు
దారం రమణమ్మ ...రెస్పాండెంటు/రెస్పాండెంటు

టు,
దారం రమణమ్మ, భర్త. దారం పిచ్చి రెడ్డి,
నివాస డోర్ నెం.73-11-411, 4వలైను
ఏటుకూరు రోడ్, దర్గామాణ్యం, గుంటూరు.

పై నెంబరు అప్పీలు ఎ.యస్.184/2024లో మరియు ఐ.ఎ.నెం.1/2024 ఇన్ ఎ.యస్.నెం. 184/2024 ఇంజంక్షన్ పిటీషనులో రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది.09-12-2024కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనిచో మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

సి.నరేంద్రబాబు,
పిటీషనర్ / అప్పీలెంటు తరపు న్యాయవాది,
బృందావన్ గార్డెన్స్, గుంటూరు.

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు ఫైలు

ఐ.ఎ. 807/2013 ఇన్ ఓ.యస్. 29/2011

కటికాల శివప్రసాద్ రిప్ బై స్పెషల్ పవర్ ఆఫ్ అటార్నీ ఏజెంటు ఏనుగుల సాంబశివరావు ..... పిటీషనర్

వర్సెస్

గోనుగుంట్ల వాసవి ఉషాకుమారి Rep by her GPA holder సీతళపు మధుప్రసాద్ వగైరా .... రెస్పాండెంట్

నోటీసు

టు :

R1: గోనుగుంట్ల వాసవి ఉషాకుమారి, Rep by her GPA holder సీతళపు మధు ప్రసాద్ తండ్రి : జనార్ధనరావు, బరన్‌పేట, నరసరావుపేట.

R2: చిన్ని వెంకట రామసుబ్బారావు, Adopted తండ్రి : కోటయ్య, 3-12-28/ఎ, పవర్‌హౌస్‌రోడ్డు, నరసరావుపేట.

R3: చింతా కిరణ్‌కుమార్, తండ్రి : నాగేశ్వరరావు, ఫ్లాట్ నెం. 305, లక్కిహోమ్స్, రామిరెడ్డిపేట, నరసరావుపేట.

మీ వగైరాలపై పిటీషనరు దావాను తిరిగి రెస్టోరు చేయించమని కోరుతూ పిటీషను దాఖలు చేసి మీకు ఎన్నిసార్లు కోర్టు ద్వారా రిజిష్టరు పోస్టు ద్వారా నోటీసులు పంపిననూ బుద్ధిపూర్వకంగా తీసుకోనందున శ్రీ కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా, నోటీసులు జారీకై ఉత్తర్వులు ఇచ్చినందున మీరు స్వయంగా గానీ, అడ్వకేటు గారి ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట ది. 14-11-2024న ఉదయం 10-30గం.ల లగాయతు హాజరు కాని యెడల పై వ్యాజ్యమును మీ పరోక్షమందు చట్ట ప్రకారం తీర్మానం చేయబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 14-11-2024

ఇట్లు
జి.వి.సుబ్రహ్మణ్యం,
పిటీషనరు తరపు అడ్వకేటు.
నరసరావుపేట.

यूनियन बैंक ऑफ इंडिया
भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత: 1) మెస్సర్స్ కస్తూరి కాటన్ ట్రేడర్స్ తరపున యజమాని: శ్రీ టూబాటి రామారావు, డోర్ నెం.5-55, హైస్కూల్ రోడ్డు, మెయిన్ రోడ్డు, గణపవరం గ్రామము, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, పిన్-522619. **2) శ్రీ టూబాటి రామారావు, తండ్రి: లేటు టూబాటి చిన్నబ్బాయి,** హైస్కూల్ రోడ్డు, మెయిన్ రోడ్డు, గణపవరం గ్రామము, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, పిన్-522619. **హామీదారులు: 3) శ్రీ టూబాటి రామారావు, తండ్రి: లేటు టూబాటి చిన్నబ్బాయి,** హైస్కూల్ రోడ్డు, మెయిన్ రోడ్డు, గణపవరం గ్రామము, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, పిన్-522619. **4) మెస్సర్స్ శ్రీ లక్ష్మి కాటన్ కార్పొరేషన్, గణపవరం తరపున మేనేజింగ్ పార్టనర్ - లేటు టూబాటి చిన్నబ్బాయి,** డోర్ నెం.5-55, హైస్కూల్ రోడ్డు, మెయిన్ రోడ్డు, గణపవరం గ్రామము, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, పిన్-522619. **5) శ్రీమతి లక్ష్మి శిరీష,** డోర్ నెం.5-55, హైస్కూల్ రోడ్డు, మెయిన్ రోడ్డు, గణపవరం గ్రామము, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, పిన్-522619. **6) శ్రీమతి టూబాటి కస్తూరి (లేటు టూబాటి చిన్నబ్బాయి యొక్క చట్టబద్ధవారసులు),** డోర్ నెం.5-678, జి.టి.రోడ్డు, NH-5, గణపవరం గ్రామము, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, పిన్-522619. **7) శ్రీమతి కాట్రు విజయలక్ష్మి (లేటు టూబాటి చిన్నబ్బాయి యొక్క చట్టబద్ధవారసులు), భర్త: కాట్రు శ్రీనివాసరావు,** డోర్ నెం.5-55, హైస్కూల్ రోడ్డు, మెయిన్ రోడ్డు, గణపవరం గ్రామము, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, పిన్-522619. **8) శ్రీమతి ముప్పాళ్ళ పద్మావతి వురఫ్ చిన్నమ్మాయి (లేటు టూబాటి చిన్నబ్బాయి యొక్క చట్టబద్ధవారసులు), భర్త: కృష్ణారావు,** డోర్ నెం.5-27-3, గణపవరం గ్రామము, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, పిన్-522619. **9) శ్రీమతి టూబాటి నాగమల్లేశ్వరి & ఇతరులు (లేటు టూబాటి చిన్నబ్బాయి యొక్క చట్టబద్ధవారసులు),** డోర్ నెం.5-678, జి.టి.రోడ్డు, NH-5, గణపవరం గ్రామము, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, పిన్-522619.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి మెస్సర్స్ కస్తూరి కాటన్ ట్రేడర్స్ వారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.09-05-2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 28-07-2022** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు** చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయబడతాయి మరియు హెచ్చుధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కోటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా అలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.09-05-2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన స్థిరాస్తుల వివరాలు క్రింద వివరించబడ్డాయి:

ఆస్తి-1: గుంటూరు జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామము, లారీ స్టాండ్ దగ్గర, శివప్రియ కాలనీ, డి.నెం. 950/78, 1530/1979, 334/B నందు **శ్రీ టి.రామారావుకు చెందిన** య॥ 2.45 సెంట్లు విస్తీర్ణముగల రూరల్ రెసిడెన్షియల్ ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **ఈ దిగువ హద్దులలో: తూర్పు:** శేషయ్య యొక్క స్థలము; **దక్షిణం:** నాయుడు పురుషోత్తం యొక్క స్థలము; **పడమర:** గాలి వీరయ్య మరియు ఇతరుల యొక్క స్థలము; **ఉత్తరం:** సర్కిల్ డొంక.

ఆస్తి-2: రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.452/1995, తేది.25-02-95, రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.849/1995, తేది.28.03.95 ద్వారా మెస్సర్స్ శ్రీ లక్ష్మి కాటన్ కార్పొరేషన్, గణపవరం తరపున మేనేజింగ్ పార్టనర్ - లేటు టూబాటి చిన్నబ్బాయికి చెందిన ఆస్తి. గుంటూరు జిల్లా, చిలకలూరిపేట, సినిమా హాల్ దగ్గర, గణపవరం గ్రామము మరియు పంచాయతీ, డి.నెం.206 నందు రూరల్ ఇండస్ట్రియల్ స్థలము మరియు జిన్నింగ్ మిల్ ఆస్తి కలుపుకొని. స్థలము యొక్క విస్తీర్ణము: 1427.74 చ॥గ॥ (1081.74 + 346.00). స్థలము యొక్క విస్తీర్ణము: 1427.74 చ॥గ॥ (1081.74 + 346.00). వాల్యూయేషన్ కోసం పరిగణించబడిన స్థలము యొక్క విస్తీర్ణము: 1427.74 చ॥గ॥. **సరిహద్దులు: తూర్పు:** బజారు కొంతమేరకు మరియు శ్రీ లక్ష్మి కాటన్ కార్పొరేషన్‌కు చెందినది కొంతమేరకు; **దక్షిణం:** మెస్సర్స్ శ్రీ లక్ష్మి కార్పొరేషన్ కు చెందిన ఆస్తి; **పడమర:** జామని వీర రాఘవయ్య & ఇతరులకు చెందిన ఆస్తి; **ఉత్తరం:** 22 లింకుల వెడల్పుగల బజారు.

ఆస్తి-3: రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.137/2011, తేది.07-01-2011 ద్వారా శ్రీ టి.రామారావుకి చెందిన ఆస్తి. గుంటూరు జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామము, చక్రధర్ గ్రానైట్స్‌కు తూర్పుదిశలో, సమీప డోర్ నెం.5-40-4/3, సర్వే నెం.187/ఎ & 187/బి నందు రూరల్ ఖాళీ రెసిడెన్షియల్ స్థలము. స్థలము యొక్క విస్తీర్ణము: 193.70 చ॥గ॥. వాల్యూయేషన్ కోసం పరిగణించబడిన స్థలము యొక్క విస్తీర్ణము: 193.70 చ॥గ॥. **సరిహద్దులు: తూర్పు:** నాగేశ్వరరావు గ్రానైట్స్ కంపెనీ యొక్క గోడ; **దక్షిణం:** టూబాటి రామారావు యొక్క ఆస్తి; **పడమర:** బజారు; **ఉత్తరం:** గుర్రం ఆంజనేయులు యొక్క స్థలము.

ఆస్తి-4: రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.1541/2008, తేది.16-04-2008 ద్వారా శ్రీ టి.రామారావుకి చెందిన ఆస్తి. గుంటూరు జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామము, చక్రధర్ గ్రానైట్స్‌కు తూర్పుదిశలో, సమీప డోర్ నెం.5-40-4/3, సర్వే నెం.187/ఎ & 187/బి నందు రూరల్ ఖాళీ రెసిడెన్షియల్ స్థలము. స్థలము యొక్క విస్తీర్ణము: 755.33 చ॥గ॥. వాల్యూయేషన్ కోసం పరిగణించబడిన స్థలము యొక్క విస్తీర్ణము: 755.33 చ॥గ॥. **సరిహద్దులు: తూర్పు:** డి.నాగేశ్వరరావుకు చెందిన ఆస్తి; **దక్షిణం:** మల్లాది అన్నపూర్ణకు చెందిన స్థలము; **పడమర:** వెండార్ చేత వదిలివేయబడిన బజారు; **ఉత్తరం:** కెల్లంపల్లి పుల్లారావుకు చెందిన స్థలము.

తేది : **08-11-2024** సం/- అధీకృత అధికారి
ప్రదేశము : విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

భీమవరం రైల్వేగేటు మూసివేత

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ట్రాక్ మరమ్మతులు కారణంగా మండలంలోని భీమవరం రైల్వే గేటును రైల్వే అధికారులు సోమవారం మూసివేశారు. సత్తెనపల్లి - భీమవరం మార్గంలో ఉన్న రెల్వే లెవెల్ క్రాసింగ్ గేట్‌ను సోమవారం ఉదయం నుంచి మంగళవారం సాయంత్రం వరకు గేటు మూసి ఉంచుతామని చెప్పారు. గేటు మూసివేయటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

బొమ్మరాజుపల్లి వెల్ఫేర్ అసిస్టెంట్ సస్పెండ్

ప్రజాశక్తి-ఈపూరు

బొమ్మరాజుపల్లి గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ బాణావత్ గోవర్ధన్ నాయక్‌ను సస్పెండ్ చేస్తూ పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల ఒకటవ తేదీన పింఛను పంపిణీ నగదు రూ.1.76 లక్షలను సొంతానికి వాడుకున్న కారణంగా విధుల నుండి తొలగించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే సస్పెన్షన్‌కు సంబంధించి తమకు సమాచారమేమీ రాలేదని ఎంపిడిఒ కె.ప్రభాకరరావు పేర్కొన్నారు.

పట్టభద్రుల ఓటు కోసం 7,184 దరఖాస్తులు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ : ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటు నమోదు కోసం మాచర్ల నియోజకవర్గ పరిధిలో 7,184 అర్జీలు అందినట్లు డిప్యూటీ తహశీల్దార్ బి.వాణి సోమవారం తెలిపారు. మాచర్ల టౌన్, రూరల్‌లో 3,414, వెల్దుర్తి మండల పరిధిలో 715, కారంపూడిలో 1063, రెంటచింతలలో 1009, దుర్గిలో 983 అర్జీలు నేరుగా, ఆన్‌లైను ద్వారా అందినట్లు వివరించారు. మండలాల వారిగా, మాచర్ల టౌన్‌లో బూత్ లెవల్ అధికారులు అర్జీలను తనిఖీ చేసి సహాయ నమోదు అధికార్లకు సిఫార్స్ చేస్తారని, బిఎల్‌ఒలకు దరఖాస్తుదారులు సహకరించాలని కోరారు.

బొగ్గరం జెడ్‌పి పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి-ఈపూరు: మండలంలోని బొగ్గరం జెడ్‌పి పాఠశాలను పల్నాడు జిల్లా డిప్యూటీ డిఇఒ కె.వేణుగోపాల్ సోమవారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పూర్వ విద్యార్థుల సహకారంతో చేపడుతున్న అభివృద్ధి పనులపై హర్షం వ్యక్తం చేశారు. పదవ తరగతి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరీక్షించి ఉత్తమ మార్కుల సాధనకోసం పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులతో సమావేశమై హెచ్‌ఎం వీరప్పయ్యతోపాటు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

ఫణిదంలో రేపు కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : మండల పరిధిలోని ఫణిదంలో శంకర కంటి ఆస్పత్రి ఉచిత కంటి వైద్యశిబిరం బుధవారం ఉంటుందని టిడిపి గ్రామ అధ్యక్షులు నిమ్మగడ్డ పూర్ణయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని జెడ్‌పి పాఠశాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు శిబిరం ఉంటుందని, హాజరయ్యేవారు ఆధార్ కార్డ్, రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డుల ఫొటోస్టాట్ కాపీలు తెచ్చుకోవాలని సూచించారు.

నరసరావుపేటలో ప్రచారం

మాచర్లలో ప్రచారం

అప్పుడు బాదుడే బాదుడు.. ఇప్పుడు మళ్లీ బాదుడు

విద్యుత్ భారాలను ఉపసంహరించుకోవాలి - సమస్యల పరిష్కారం కోసం ప్రజాపోరు - జిల్లా వ్యాప్తంగా సిపిఎం శ్రేణుల ప్రచారం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజా సమస్యల పరిష్కారం కోసం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజాపోరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ తెలిపారు. ప్రజాపోరు ప్రచార యాత్రలో భాగంగా నరసరావుపేట పట్టణం మల్లమ్మ సెంటర్‌లో సోమవారం కరపత్రాలు పంపిణీ చేశారు. విజయ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా పాలన సాగిస్తోందని, రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి కూడా అదే బాటలో ఉన్నాయని విమర్శించారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినా విధానాలు మారలేదన్నారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులు పెరిగిపోయాయని ఆవేదన వెలిబుచ్చారు. జమిలి ఎన్నికలకు సిపిఎం వ్యతిరేకమన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బాదుడే బాదుడు అన్న టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రకాల ధరలు, ఛార్జీలు పెంచి ప్రజలపై భారం వేస్తోందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో విఫలమయ్యారన్నారు. విచ్ఛిన్నకర బిజెపి ఎజెండాను పవన్ కళ్యాణ్ మోస్తున్నారని దుయ్యబట్టారు. స్కీమ్ వర్కర్లపై రాజకీయ కక్షసాధింపు చర్యలు మానుకుని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై 14న కలెక్టరేట్ వద్ద, జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో చేపట్టే ధర్నాల్లో ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సిలార్ మసూద్, మస్తాన్‌వలి పాల్గొన్నారు.

రొంపిచర్ల మండలం సంతగుడిపాడులో ప్రజాపోరు ప్రచార యాత్ర నిర్వహించగా సిపిఎం నాయకులు ఎస్.వెంకటేశ్వరరాజు మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను సత్వరమే అమలు చేయాలన్నారు. 14న తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని కోరారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక ఎన్నార్టీ సెంటర్ నుండి చౌత్ర సెంటర్ వరకు కరపత్రాల పంపిణీతో ప్రచారం చేశారు. 14న ఉదయం 10 గంటలకు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని సిపిఎం పట్టణ కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు కోరారు. అర్హులందరికీ సామాజిక పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇళ్ల నిర్మించుకునే వారికి రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని సుందరయ్య కాలనీలో ప్రచారం చేపట్టగా సిపిఎం మండల కన్వీనర్ టి.శ్రీనివాసరావు మాట్లాడారు. ఇసుక లేకపోవడం వల్ల భవననిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సుందరయ్య కాలనీలో పేదలకు ఇంటి పన్నులు రూ.700-1000 వరకు వేస్తున్నారని, దీన్ని తగ్గించాలని కోరారు. వరదలు వల్ల కాలనీలో అపారిశుధ్యం పెరిగిందని, పాములు సంచరిస్తున్నాయని, సత్వరమే పారిశుధ్య పనులు చేపట్టాలని కోరారు. ఇంటింటికి కులాయి పేరుతో గత ప్రభుత్వం ప్రారంభించిన నీటి పథకం సుందరయ్య కాలనీకీ వర్తింపజేయాలన్నారు. వీధిలైట్లు, సీసీ రోడ్లు వేయించాఇలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై 14న తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాకు ప్రజలు తరలిరావాలని కోరారు. షేక్ సిలార్, నాగేశ్వరరావు, ఫాతిమా, తిరుమలయ్య సైదాబీ, చెత్తాబీ, పార్వతి, మస్తాన్, పుల్లయ్య, భాస్కర్, పేరయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని మార్టిన్ కాలనీలో ప్రచారం చేపట్టగా జిల్లా నాయకులు కె.హనుమంతరెడ్డి, పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. రంజాన్‌బి, తిరుమల లక్ష్మి, శివరామకృష్ణ, నాసర్ బి, కోటమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

పట్టణంలో నిర్వహించిన ప్రచారంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ట్రూఅప్ ఛార్జీల పేరుతో విద్యుత్ భారాలు మోపటం అన్యాయమన్నారు. ఉద్యోగాల భర్తీ కోసం నిరుద్యోగులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారన్నారు. నాయకులు బి.మహేష్, వై.సురేష్, వెంకటరత్నం, శోభన్‌కుమార్, వెంకట్రావ్ పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబుకు వినతిపత్రం ఇస్తున్న 104 ఉద్యోగులు

కుటుంబాన్ని పోషించలేక.. పిల్లలకు ఫీజులు కట్టలేక..

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని, సమస్యలు పరిష్కరించాలని 104 ఉద్యోగులు ఏపీ 104 ఎం.ఎం.యు ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. యూనియన్ అధ్యక్షులు వి.ఆర్ ఫణికుమార్ మాట్లాడుతూ కొన్నేళ్లుగా చాలీచాలని జీతాలతో ఎన్నో బాధలు పడుతూ కుటుంబాలను నెట్టుకొస్తున్నామని, జీతాలు కూడా రెండు మూడు నెలలకోసారి ఇస్తున్నారని వాపోయారు. కుటుంబ పోషణ భారంగా మారిందని, పిల్లల స్కూలు ఫీజులు కట్టలేక పోతున్నామని, అప్పులపాలయ్యామని ఆవేదనకు గురయ్యారు. 104 సర్వీసును ప్రభుత్వమే నిర్వహించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. 104 వాహనాలను పిహెచ్‌సిలకు అనుసంధానం చేసి నడపాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ట్రెజరర్ అశోక్‌బాబు, సెక్రటరీ కృష్ణవాసు, నాగూర్‌బాబు, డి.వీరాంజనేయులు, నరసింహారావు, ఎలీషా, రామాంజనేయులు, బి.విజయబాబు, కే.రవితేజ పాల్గొన్నారు.

డిగ్రీ కాలేజీలో సమస్యలపై ఎస్ఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలోని అన్నం గురవమ్మ కృష్ణమూర్తి డిగ్రీ కళాశాలలో సౌకర్యాల్లేక విద్యార్థులు అవస్థ పడుతున్నారని, తక్షణమే సౌకర్యాలు కల్పించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు డిప్యూటీ తహశీల్దార్ రవికి సోమవారం వినతిపత్రం ఇచ్చారు. ఎస్ఎఫ్ఐ నాయకులు

షాదుల్లా, ఫణింద్ర మాట్లాడుతూ ఎంతో మంది పేద విద్యార్థులు డిగ్రీ చదువుకునేందుకు కళాశాలకు వస్తున్నారని, సరైన గదులు, తాగునీటి వసతి లేవని చెప్పారు. కాంట్రాక్టు అధ్యాపకులతో వారం రోజుల్లో సిలబస్ పూర్తి చేస్తున్నారని, పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కు అవకాశం కల్పిస్తున్నారని చెప్పారు. తరగతి గదులు శిథిలావస్థకు చేని పెచ్చులుడుతున్నాయని, లైట్లు, ఫ్యాన్లు పని చేయటం లేదని, గ్రంథాలయం ఉన్నా తాళాలు తీయడం లేదని, మరుగుదొడ్లు లేవని వివరించారు. దీనిపై గతంలోనే ఫిర్యాదు చేయగా 10 రోజుల్లో సౌకర్యాలు కల్పిస్తామని చెప్పి నెలరోజులైనా పట్టించుకోలేదని విమర్శించారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చినవారిలో డివైఎఫ్ఐ నాయకులు జె.రాజ్ కుమార్ ఉన్నారు.

వెండింగ్ జోన్ల ఏర్పాటుకు సహకరించాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో వెండింగ్ జోన్ల ఏర్పాటుకు వీధి వ్యాపారులు, సంఘాల ప్రతినిధులు సహకరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. సోమవారం జిఎంసి కౌన్సిల్ హాల్లో వీధి వ్యాపారుల సమస్యలు, వెండింగ్ జోన్‌ల నిర్ధారణ తదితర అంశాలపై ట్రాఫిక్, ఆర్అండ్‌బి, ట్రాన్స్‌పోర్ట్, మెప్మా తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. తొలుత వెండర్స్ కమిటి సభ్యులను వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వీధి వ్యాపారుల నుండి అద్దెల పేరుతో దోచుకుంటున్న దళారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ అన్నారు. ప్రస్తుతం అత్యవసరంగా నగరంలో వెండింగ్ జోన్లను నిర్ధారణ చేసుకోవాల్సిన అవసరం ఉందని, అందుకు ముందుగా నూతన వెండింగ్ కమిటిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. కమిటిలో చట్ట ప్రకారం వీధి వ్యాపారులు, ఆయా డిపార్ట్మెంట్ అధికారులు, ప్రజా ప్రతినిధులు మాత్రమే సభ్యులుగా ఉంటారన్నారు. కమిటి ఏర్పాటు తర్వాత డిశంబర్ 10 నాటికి జోన్లను ఫైనల్ చేసుకునే లక్ష్యంతో స్థలాల పరిశీలన చేయాలన్నారు. ఆయా స్థలాలు వీధి వ్యాపారులు నిర్భయంగా, స్వేచ్ఛగా ఎవిధమైన దోపిడీకి గురి కాకుండా వ్యాపారం చేసుకునేలా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. జోన్ల ఏర్పాటు ద్వారా వ్యాపారస్తులకు గుర్తింపు కార్డులు, పిఎం స్వానిధి బ్యాంక్ రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. రోడ్లు, ఫుట్ పాత్‌లు, డ్రైన్లు ఆక్రమణలను దశల వారీగా తొలగిస్తామని తెలిపారు. తొలగించిన ప్రాంతాల్లో వాస్తవంగా వీధి వ్యాపారాలు చేసుకునే వారు అర్జీలు ఇస్తే వారికి తాత్కాలికంగా వ్యాపారం చేసుకోవడానికి స్థలాన్ని కేటాయిస్తామని తెలిపారు. అలాగే ఈ నెల 14 నుండి జిఎంసి ప్రధాన కార్యాలయంలో వీధి వ్యాపారుల గుర్తింపు దరఖాస్తులను ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి అందిస్తామని, వీధి వ్యాపారులు దరఖాస్తు పూర్తి చేసి, అదే కౌంటర్ లో అందిస్తే వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి, గుర్తింపు కార్డ్‌లు అందిస్తామని తెలిపారు.సమావేశంలో అదనపు కమిషనర్ సిహెచ్.ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ డి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, జిఎంసి ఉపా సెల్ పిఒ జె.రామారావు తదితరులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

సమస్యలతో ప్రజలు సతమతం

పరిష్కరించాలని సిపిఎం ప్రజాపోరు ప్రచారం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

రాజధానిలో కార్మికులకు అంగన్వాడీలకు ఆశాలకు ఇతర స్కీం వర్కర్లకు గత ప్రభుత్వం నిలిపివేసిన సామాజిక పెన్షన్‌లను పునరుద్ధరించాలని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మంగళగిరి మండలం నిడమర్రులో ప్రజాపోరు ప్రచార కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మంగళగిరి మండలంలోని రాజధాని గ్రామాలైన నిడమర్రు , కురగల్లు, నీరుకొండ, బేతపూడి, నవులూరు, ఎర్రబాలెం గ్రామాలలో పర్యటించింది. ఈ సందర్భంగా ఎం రవి మాట్లాడారు. రాజధానిలో అభివృద్ధి పనులు ప్రారంభం కాబోతున్ననేపధ్యంలో పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు. రాజధాని గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు, హైకోర్టు, అసెంబ్లీ, సచివాలయంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అడ్డు అదుపు లేకుండా పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను అరికట్టి బ్లాక్ మార్కెట్ దారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. రేషన్ దుకాణాల ద్వారా నిత్యవసర వస్తువుల ను ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచము అని చెప్పి , మాట తప్పి ప్రజలపై వేయబోతున్న 18 వేల కోట్ల రూపాయల విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు మహిళలు, బాలికలపై అత్యాచారాలు, దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, రాజధానిలో రైతులకు, అసైన్డ్ రైతులకు పెండింగ్ ఉన్న వార్షిక కౌలును చెల్లించాలని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కై నవంబర్ 14న తహశీల్దార్ కార్యాలయాల ఎదుట జరిగే ధర్నాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారుసిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం భాగ్యరాజు మాట్లాడుతూ రాజధానిలో నెలకొల్పిన ఎస్ఆర్ఎం, అమృతమయ, విట్ యూనివర్సిటీల్లో రాజధాని పిల్లలకు ఉచితంగా విద్యను అందించాలని డిమాండ్ చేశారు. అత్యవసరమైన మందులు, పాల పదార్థాలపై బిజెపి ప్రభుత్వం జీఎస్టీ విధించడం దుర్మార్గమని వాటిపై విధించిన జీఎస్టీని ఎత్తి వేయాలని కోరారు. మంగళగిరి నుండి పెదపరిమి మీదుగా అమరావతి వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారి ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని, ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్డు బాగుండ లేదనే సాకుతో మంగళగిరి ఆర్టీసీ డిపో వారు అమరావతి బస్సులను సైతం నిలిపివేశారని, వెంటనే రోడ్డు మరమ్మతులు చేయించి మంగళగిరి అమరావతి బస్సుల రాకపోక లు కొనసాగే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వల్లభాపురం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజధానిలో వివిధ వృత్తుల్లో పనిచేస్తున్న వారికి ఉపాధి లేకపోవడంతో ఆర్థిక సమస్యలతో సతమతం అవుతున్నారని వారికి షరతులు లేని బ్యాంకు రుణాలు అందజేసి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నిడమర్రు ఒకటవ శాఖ కార్యదర్శి కట్టె పోగు వెంకటేశ్వర్లు, రెండవ శాఖా కార్యదర్శి గైరబోయిన నాగేశ్వరరావు ఎర్రబాలెం శాఖ కార్యదర్శి అత్తులూరి వీర వెంకయ్య పార్టీ నాయకులు ఎం రాజముని గణేష్ అంకమ్మరావు తదితరులు

14న తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

బిజెపి ప్రభుత్వం కేంద్రంలోమూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక, ప్రజలు నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగి అనేక ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం తాడేపల్లి మండల నాయకులు పల్లె కృష్ణ అన్నారు. సోమవారం ఎంటిఎంసీ పరిధిలోని మెల్లంపూడి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కరించాలని కోరుతూ, కరపత్రాలు పంపిణీ చేసి, సిపిఎం శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె కృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల కాలంలోనే నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదేవిధంగా ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ బారాలు వేయడాన్ని సిపిఎం పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని అన్నారు. అంతేకాకుండా తాడేపల్లి మండలంలో ఇసుక అందుబాటులోకి లేకపోవడంతో భవన నిర్మాణ కార్మికులు పనులు కోల్పోయి ఇబ్బందులు పడుతున్న క్రమంలో ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తేవాలని, సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక స్థానిక సమస్యల పైన ఈ నెల 14వ తేదీన తాడేపల్లి మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద జరుగు ధర్నాలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని, జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఎం మెల్లంపూడి గ్రామ శాఖ కార్యదర్శి కంచర్ల సాంబశివరావు, సిపిఎం సీనియర్ నాయకులు కంచర్ల జేమ్స్, జబ్బర్, లక్ష్మణరావు, నాగుల మీరా తదితరులు పాల్గొన్నారు.

మెల్లంపూడిలో ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

7.2 కిలోల గంజాయి స్వాధీనం

25 మందిపై కేసులు

ప్రజాశక్తి-గుంటూరు

అరకు నుండి గంజాయి విక్రయిస్తున్న వారు, అలాగే వినియోగిస్తున్న 25 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. వీరిలో ఎక్కువమంది విద్యార్థులు, మెకానిక్‌లు, వంట పని చేసుకునే ఉన్నారు. సోమవారం పట్టాభిపురం పోలీసు స్టేషన్ సిఐ వీరేంద్ర బాబు ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ విక్రయ దారుల నుండి సుమారు 7.2 కేజీల గంజాయి, రూ.3,800ల నగదు సీజ్ చేసినట్లు తెలిపారు. గంజాయి అమ్ముతున్న 7గురు ముద్దాయిలను రిమాండ్‌కు పెడుతూ, గంజాయి సేవించే 18 మందిని కూడా అరెస్ట్ చేసి, స్టేషన్ బెయిల మంజూరు చేశామన్నారు. అరకులో గంజాయి సరఫరా చేస్తున్న మిగిలిన ఇద్దరు ముద్దాయిలను కూడా త్వరలో అరెస్టు చేస్తామని వెల్లడించారు. అరకు నుండి గంజాయి తెచ్చి గుంటూరులో అమ్ముతున్న శ్రీనివాసరావుపేటకు చెందిన షేక్.అల్తాఫ్, సంగడి గుంటకు చెందిన మొహమ్మద్ దావుద్దీన్, శ్రీనివాసరావుపేటకు చెందిన షేక్.యూసుఫ్, కొత్తపేటకు చెందినషేక్ రోషన్, శ్రీనివాసరావుపేటకు చెందిన తన్నీరు బాలాజీపై కేసులు నమోదు చేశారు. అలాగే అరకు నుండి వచ్చిన గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లుగా నగరంలో విక్రయిస్తున్న శావల్యాపురం మండలం, పిచికలపాలెంకు చెందిన ఎగినాటి.అనిల్, గుంటూరు, పొన్నూరు రోడ్డులోని చంద్రబాబుకాలనీకి చెందిన పందిరి సుధాకర్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు.వీరు నగరంలో వివిధ ప్రాంతాల్లో నివశించే విద్యార్థులు, మెకానిక్‌లు, కూలి పనులు చేసుకునే వారికి విక్రయిస్తున్నారని సిఐ తెలిపారు. దీంతో గంజాయి అమ్మే వారు తెలిపిన సమాచారం మేరకు గంజాయి తాగే 18 మందినికూడా అదుపులోకి తీసుకున్నామని వెల్లడించారు.

అరెస్ట్ అయిన వారితో సిఐ వీరేంద్రబాబు, ఇతర పోలీసు అధికారులు

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల సెక్రెటరీ తదితరులు

వెయిట్ లిఫ్టింగ్‌లో చలమయ్య కాలేజి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక సంగడిగుంటలోని చలమయ్య డిగ్రీ కాలేజి విద్యార్థులు ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ నిర్వహించిన అంతర్ కళాశాల వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో అత్యంత ప్రతిభ చూపారని కళాశాల ప్రిన్సిపాల్ యం.శ్రీనివాసరావు తెలిపారు. 81 కెజిల విభాగంలో టి.నాగజ్యోతి సిల్వర్ మెడల్, షేక్.అబ్దుల్ మతీన్ సిల్వర్ మెడల్ సాధించారన్నారు. ఆయా విద్యార్థులను సోమవారం కళాశాల సెక్రెటరీ కర్పూరపు రామకృష్ణ ప్రభు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, కోచ్ ఎండి. కమ్రూద్దీన్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిగారు.. స్పందించరూ.. : సిఐటియు

ప్రజాశక్తి-తాడేపల్లి

సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు యాజమాన్యం నుండి న్యాయంగా రావలసిన రూ.43 కోట్ల రూపాయలను ఇప్పించే దాంట్లో స్థానిక శాసనసభ్యులు, మరియు మంత్రివర్యులు నారా లోకేష్ జోక్యం చేసుకొని సమస్య పరిష్కరించాలని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు కోరారు. తమకు కోర్టు తీర్పుల ప్రకారం న్యాయంగా రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 15 రోజులకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ యాజమాన్యం ఇప్పటికైనా స్పందించాలని ఆయన కోరారు. సమస్య పరిష్కారం చేసుకోవడానికి కార్మిక వర్గం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రభుత్వం కూడా దిశగా ఆలోచించి యాజమాన్యం చర్చలకు ఒప్పించి సమస్య పరిష్కారానికి కషి చేయాలని కోరారు. ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న న్యాయమైన ఆందోళనకు ప్రభుత్వం చొరవ తీసుకొని నిర్ణయం చేయాలని కోరారు. దీక్షలో కూరపాటి స్టీవెన్, బి అంకయ్య, సాంబయ్య, ఎం ఆశీర్వాదం, నవనీతం, రమాదేవి, శారద, కె ఆదినారాయణ, నాగేశ్వరరావు, షకీలా, ఇమాంబి, కష్ణ, రమణ, ఇస్రాయిల్, పిచ్చయ్య, జ్యోతి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ అమలు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-తాడేపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని సిపిఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కొట్టే కరుణాకరరావు కోరారు. సోమవారం సిపిఎం ప్రజా పోరుప్రచారంలో భాగంగా తాడేపల్లి పట్టణంలోని కృష్ణానది రోడ్డు, మహానాడులో 22 రోడ్డు ప్రాంతాల్లో ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా కరుణాకర్ రావు మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానాన్ని అమలు జరపాలని కోరారు. బెల్ట్ షాపులను నియంత్రించకపోగా విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు సాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే మద్యం అమ్మకాలు నియంత్రించాలని కోరారు. కార్యక్రమంలో పి గిరిజ , ఉష, ఎస్ కె భాష, కే ప్రభాకర్, పి దుర్గారావు, ఎల్ సత్యం పాల్గొన్నారు.

మద్దతు ధర దక్కని పత్తిరైతులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చే ప్రతీ ఫిర్యాదు పరిష్కారం కావాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో ప్రజల నుండి 110 అర్జీలను స్వీకరించారు.

హద్దు మార్పుపై మూడేళ్లుగా తిరుగుతున్నా..

రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో నాదెండ్ల మండలం చందవరం రెవెన్యూ పరిధిలో గల భూమి హద్దులు మారాయని, దీనిపై మూడేళ్లుగా రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం, పొనుగుపాడుకు చెందిన యలం సూర్యనారాయణ ఫిర్యాదు చేశారు.

ఆ భూమిని శ్మశానానికి కేటాయించండి

13 ఏళ్ల క్రితం పిడుగురాళ్లకు సమీపంలో ఏర్పడిన అయ్యప్ప నగర్‌లో 2 వేల మందికి పైగా 600 వరకు స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నామని, శ్మశాన వాటిక లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వంగా శివారెడ్డి ఫిర్యాదు చేశారు. ఇప్పటివరకు శ్రీనివాస కాలనీ లేదా కాల్వకట్టపై అంత్యక్రియలు చేస్తున్నామని, సున్నపురాయి క్వారీ వద్ద గల ఉన్న 4 ఎకరాల పోరంబోకును శ్మశానానికి కేటాయించాలని కోరారు.

ఉద్యోగమైనా, మీసేవ కేంద్రమైనా ఇవ్వండి

10 ఏళ్ల వయసులో ఉండగా వాటిల్లిన రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి పోయింది. అయినా డిగ్రీ పూర్తి చేసి జిరాక్స్ షాప్ ద్వారా జీవనం సాగిస్తున్నానని సత్తెనపల్లి పట్టణానికి చెందిన అంచుల పద్మ తెలిపారు. అంతంతమాత్రంగా వస్తున్న ఆదాయంతో కుటుంబ పోషణ కష్టంగా ఉందని, కాంట్రాక్టు లేదా ఔట్ సోర్సింగ్ ఉద్యోగం ఇప్పించాలని, లేదా మీ–సేవా మంజూరు చేయాలని విన్నవించారు.

దళారుల ప్రమేయాన్ని కట్టడి చేయాలి

పల్నాడు జిల్లాలో ప్రధాన వాణిజ్య పంట అయిన పత్తిలో గులాబీ రంగు పురుగు ఉధృతితో దిగుబడి ఎకరాకు 4 క్వింటాళ్లకు పడిపోయిందని, అందువల్ల వచ్చే ఏడాది మార్చి వరకు ఉండాల్సిన పత్తికి గడ్డి మందు కొట్టి ఎండబెట్టి ఇప్పటికే దున్నేస్తున్నారని రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి బాలకృష్ణ అన్నారు. రైతులను ఆదుకోవాలని కోరుతూ గ్రీవెన్స్‌లో విన్నవించారు. ఈ సందర్భంగా రైతు సంఘం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య మాట్లాడుతూ గతేడాది సగం పొలాల్లో మాత్రమే పంటలు సాగయ్యాయని చెప్పారు. పత్తి గతంలో

ఎకరాకు 10–15 క్వింటాళ్లు దిగుబడి వచ్చేదని, ఇప్పుడు దిగబడి తగ్గడంతోపాటు తేమ శాతం సాగుగా చూపి ప్రైవేటు వ్యాపారులు క్వింటాళ్ రూ.5 వేలలోపే కొంటున్నారని చెప్పారు. సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఇంకా తెరవలేదని, అయితే సత్తెనపల్లి, ఇతర ప్రాంతాల్లో ప్రైవేట్ జిన్నింగ్ మిల్లులను అద్దెకు తీసుకొని ఆ మిల్లుల ప్రాంగణంలోని కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయించడం సరికాదని అన్నారు. దీనివల్ల పారదర్శకత ఉండదన్నారు. సిసిఐ అధికారులు, బ్రోకర్లు, మార్కెటింగ్ శాఖ అధికారులు, మిల్లుల యజమానులు కుమ్మక్కై వినీతికి పాల్పడే అవకాశం ఉందన్నారు. గతంలో గుంటూరు జిల్లాలో ఇంతే జరిగిందని తెలిపారు. పైగా ప్రైవేటు మిల్లుల్లో రైతుల మాటకు విలువ ఇవ్వరన్నారు. నియోజకవర్గ కేంద్రాల్లో ప్రభుత్వ మార్కెట్ యార్డుల ఆవరణలోనే కొనుగోలు కేంద్రాలు తెరవాలని డిమాండ్ చేశారు. రైతుల ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు వచ్చి పోయే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. కౌలు రైతులకు గ్రామ సచివాలయం ద్వారా ధ్రువీకరణ పత్రం ఇచ్చి, నేరుగా రైతునుండే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో దళారుల ప్రవేశాన్ని నిరోధించాలని, నాణ్యతా ప్రమాణాలను వాస్తవ ప్రాతిపదికన సడలించాలని కోరారు.

ఫుట్‌బాల్ రాష్ట్ర జట్లు ఇవే..!

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్, ప్రగతి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫుట్‌బాట్ పోటీల్లో రాష్ట్ర జట్టును ఎంపిక చేశారు. జట్టు వివరాలను ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి జి.నరసింహారావు, టోర్నమెంట్ పరిశీలకులు డాక్టర్ పి.ప్రభాకర్ ఆదివారం రాత్రి ప్రకటించారు. రాష్ట్ర బాలుర జట్టు ఎంపిక కమిటీ సభ్యులుగా సి.టి కౌర్ (తూర్పుగోదావరి), రూత్ మేరీ (కడప), బి.అనీల్ దత్తనాయక్ (గుంటూరు) వ్యవహరించారు. బాలికల జట్టు ఎంపిక కమిటీ సభ్యులుగా నారాయణరావు (తూర్పుగోదావరి), ఎల్.పిచ్చయ్య (గుంటూరు), టి.ప్రకాష్‌రెడ్డి (అనంతపురం) వ్యవహరించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు రాష్ట్ర జట్టులో స్థానం కల్పించామని వారు పేర్కొన్నారు. ఎంపికైనవారు మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో డిసెంబర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

బాలుర జట్టు : జె.మోజేష్ రాజు, ఎం.ముఖేష్, వి.విల్ స్మిత్, ఎ.స్టాలిన్ (గుంటూరు), వి.శర్వంత్, బి.మన్యూష్ సాయి చంద్ర, సి.హెచ్.వి.దుర్గా ప్రసాద్, సి.హెచ్.సందీప్ (విశాఖపట్నం), కె.జయంత్, వి.అభిరామ్‌రాజు, బి.ఈశ్వర్ (కర్నూలు), కె.సాయిమోక్ష, ఎన్.జోయిల్ (ప్రకాశం), ఎ.చైతన్య, పి.మనోజ్ కుమార్ (విజయనగరం), జి.నవదీప్ (వైఎస్ఆర్ కడప), పి.రిషితేజ (అనంతపురం), ఎ.అబ్దుల్ మజీద్ (చిత్తూరు), స్టాండ్ బైలుగా బి.ఈశ్వర్ (అనంతపురం), పి.సంగీత్ (కష్ణా), పి.కుమార్ (తూర్పుగోదావరి).

బాలికల జట్టు : బి.అనూష, ఎస్.ఆర్.యష్నశ్రీ, ఈ.లిఖిత జి.కీర్తన (అనంతపురం), టి.అరుణ, ఎన్.దీపిక, కె.అంజనాదేవి (వైఎస్ఆర్ కడప), ఎం.పవిత్రబావని, టి.యామిని ఎల్.శివదుర్గ బి.అఖిల (గుంటూరు), ఎస్.రేష్మ జి.హేమహాసిని (విశాఖపట్నం), జి.హేమశ్రీ (చిత్తూరు), వై.షైనీ (తూర్పుగోదావరి), పి.భవ్య (పశ్చిమగోదావరి), ఎస్.మహాలక్ష్మి (విజయనగరం), సిహెచ్. పూజిత (ప్రకాశం), స్టాండ్ బైలుగా వి.దీప్తి (తూర్పుగోదావరి), బి.భవాని (పశ్చిమగోదావరి), హెచ్.మధు (అనంతపురం), జె.శ్రీలక్ష్మి (గుంటూరు) ఎంపికవగా వీరిని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అభినందించారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధులు, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతిని పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావు పేటలోని కలెక్టరేట్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఇన్‌ఛార్జి డిఆర్ఒ నారదముని, ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు, భారతరత్న, విద్యావేత్త, లౌకికవాది డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి కృషి చేయాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పిలుపునిచ్చారు. అబుల్ కలాం ఆజాద్ జయంతిని సందర్భంగా నరసరావుపేట పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళు

లర్పించారు. దేశ తొలి విద్యామంత్రిగా అబుల్ కలాం ఆజాద్ రూపొందించిన విద్యా విధానం దేశాభివృద్ధికి ఎంతో తోడ్పడిందని చెప్పారు. ఆయన దేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించారని, మతసామరస్యాన్ని ఆచరించి చూపించారని కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జి.అంకమ్మ చౌదరి, కె.కోటిసుబ్బారావు పాల్గొన్నారు.

నరసరావుపేట మండలం కేసానుపల్లిలోని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కాలేజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం 'నేషనల్ ఎడ్యుకేషన్ డే' నిర్వహించారు. డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్

చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, పిపిటి ప్రెసెంటేషన్ పోటీలు నిర్వహించారు. కళాశాల కార్యదర్శి షేక్ కరీం మొహిద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులు మార్కులు, ర్యాంకల కోసం కాకుండా జ్ఞానం, విజ్ఞానం పెంచుకోవటం ముఖ్యమన్నారు. దేశానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలను కొనియాడారు. కళాశాల డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా కళాశాల తరుపున విద్యా సంబంధ విషయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిసున్నామని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ షేక్ మీరావలి, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నాగమల్లేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్ నజీమ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ హెచ్ గంగాధర్, అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్‌గా చంద్రపాల్

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

కాంగ్రెస్ పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ కో–ఆర్డినేటర్‌గా చుక్కా చంద్రపాల్ రెండోసారి నియమితులయ్యారు. స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు దాసరి జ్ఞానరాజ్ పాల్ ఆధ్వర్యంలో చుక్క చంద్రపాల్‌ను సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుడు, దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎం.వేదాద్రి, కె.లక్ష్మయ్య, ఆరిఫ్, మోహన్‌రావు, పాల్రాజు పాల్గొన్నారు.

24 మందికి సిఎం సహాయనిధి చెక్కులు

ప్రజాశక్తి - వినుకొండ

ఆనుకోని ఆపదలొచ్చిన పేదలకు సిఎం సహాయనిధి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ నియోజకవర్గ పరిధిలోని 24 మందికి మంజూరైన రూ.13 లక్షల 30 వేల 679 చెక్కులను సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే దంపతులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు అందించారు.

30వ తేదీ నుండి ఎడ్ల పందేలు

ప్రజాశక్తి - కారంపూడి

ఈనెల 30వ తేదీ నుండి వచ్చేనెల 4వ తేదీ వరకు జరిగే పల్నాటి వీరారాధాన ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రస్థాయి ఎడ్ల పందేలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొంటారని తెలిపారు. 30న పళ్ల విభాగం, ఒకటిన సేద్య విభాగం, 2న సబ్ జూనియర్స్, 3న జూనియర్స్ విభాగం, 4న సీనియర్స్ విభాగంలో పోటీలు ఉంటాయని తెలిపారు. బలప్రదర్శనకు ఎడ్లను తెచ్చేవారు 9948619245, 9949274642, 8886153090, 9949177253, 94900504489 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

తుమ్మకోట పాఠశాలలో సైకిల్ షెడ్ ప్రారంభం

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని తుమ్మకోట జెడ్‌పి పాఠశాలలో ఏళ్ల తరబడి హెచ్ఎంగా బాధ్యతలు నిర్వహించిన అక్కిరాజు సచ్చిదానంద జీవితం భావితరాల విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని వక్తలు పేర్కొన్నారు సోమవారం పాఠశాల ఆవరణలో అక్కిరాజు ఫౌండేషన్ తరపున పూర్వ విద్యార్థులు రూ.1.70 లక్షలతో నిర్మించిన సైకిల్ స్టాండును పాఠశాలకు అంకితం చేయడంతో పాటు అక్కిరాజు శ్రీహరి రచించిన సచ్చిదానందం పుస్తకాన్ని ఆవిష్కరించారు. కుసుమ, చంద్రమౌళి సుధాకర్, హెచ్ఎం రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ను ఆదర్శంగా తీసుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రతిపేద వానికి విద్య అందించాలనే దూర దృష్టి కలవారని, ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఎదగాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ ఆకాంక్షించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి వేడుకల్లో కలెక్టర్ నాగలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొని అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ చిన్నతనం నుండి స్కూల్‌లో చదవ కపోయినప్పటికీ విద్యపై ఉన్న మక్కువతో ఇంటివద్ద విద్యనభ్యసించారని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొదటి విద్యా శాఖ మంత్రిగా పని చేశారన్నారు. ప్రైమరీ, సెకండరీ, ఒకేషనల్, హైయర్ ఎడ్యుకేషన్‌ను ప్రవేశపెట్టారన్నారు. యుజీసీ కమిషన్‌ను, ఆలిండియా టెక్నికల్ ఎడ్యుకేషన్ బాడీని, సంగీత నాటక లలిత కళాశాల అకాడమీలను కూడా ఆయన హాయంలో ఏర్పాటు చేశారాన్నరు. భారత దేశానికి విశేష సేవలు అందించిన ఆయనకు 1992లో ఆయన మరణాంతరం అత్యున్నత పౌరపురస్కారం భారత రత్న ఇచ్చి గౌరవించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్, పోవర్ స్వప్నిల్ జగన్నాథ్ ,డిఇఓ సి.వి.రేణుక, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమ్మద్ షరీఫ్ , నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ సజీల, ముతవల్లిస్ ప్రెసిడెంట్ ఆదంసాహెబ్, ప్రభుత్వ ఖాజీ సిద్ధిఖ్ ప్రసంగించారు.అనంతరం ముగ్గురు ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయులను దుస్సాలువాతో సత్కరించి, మెమెంటో అందించారు. చదువులో ఉత్తమ ప్రతిభ కనపరచిన పది మంది విద్యార్థులకు మెమెంటోలు , ప్రసంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసి విజయలక్ష్మీ, ఎంఇఓ ఖుద్దూస్, ఉర్దూ డిఐ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ ఉపాధ్యాయుల్ని సత్కరిస్తున్న కలెక్టర్ తదితరులు

మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానిక పూలమాల వేస్తున్న స్కూల్ డైరెక్టర్ తదితరులు

జైన్ హైస్కూల్లో అబుల్ కలాం ఆజాద్ జయంతి

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక సంగడిగుంటలోని జైన్ హైస్కూల్లో సోమవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ మున్ను పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మున్ను మాట్లాడుతూ భారతదేశ విద్యా వ్యవస్థకు పునాదులు వేసిన మహనీయుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అని అన్నారు. దేశంలో సాంకేతిక విద్యను గ్రామగ్రామాన వ్యాప్తించే విధంగా కషిచేశారన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా స్వాతంత్ర సంగ్రామంలో పోరాటం చేసి తన కలం ద్వారా జనాన్ని జాగతం చేశారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.కనకదుర్గ, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

సైకిళ్లు పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు

విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

పేద విద్యార్థినిలకు విద్యా ప్రోత్సాహక కార్యక్రమంలో భాగంగా పెదనందిపాడు రోటరీ క్లబ్ వారు మండలంలోని పలు పాఠశాలలోని బాలికలకు ఉచితసైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పాఠశాల పూర్వ విద్యార్థి రోటరీ క్లబ్ మీడియా కోఆర్డినేటర్ పోపూరి లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం పెదనందిపాడు జడ్పీ పాఠశాల లోని విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని లక్ష్మీ దుర్గ, రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎన్ శివప్రసాద్, వై రమణయ్య, కే శ్రీధర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బహిరంగ మద్యపానాన్ని ఉపేక్షించం : ఎస్ఐ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మంగళ గిరి రూరల్ ఎస్సై సిహెచ్ వెంకట్ హెచ్చరించారు. మద్యం సేవించే వారిపై ఉపేక్షించబోమని బహి రంగ ప్రదేశాలలో మద్యం సేవించి ప్రజాశాంతికి భంగం కలిగించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలు పిల్లలు తిరిగే ప్రదేశాలలో రోడ్ల పక్కన చెట్ల కింద వాహనాలలో ఇతర బహిరంగ ప్రదేశాలలో ఎవరైనా మద్యం సేవిస్తే ప్రజా జీవనానికి భంగం వాటిల్లే విధంగా వ్యవహరిస్తే వెంటనే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ప్రజాశాంతికి భంగం వాటిల్లకుండా ఉండడానికి నిర్మానుష్యమైన ప్రదేశాలలో బహిరంగ ప్రదేశాలలో పోలీస్ సిబ్బంది గస్తీ నిరంతరం ఉంటుందని ఆయన తెలిపారు.

16న మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - దుగ్గిరాల : 16వ తేదీ శనివారం స్థానిక ఎంపీడీవో కార్యా లయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిం చనున్నట్లు ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు తెలిపారు. ఇంచార్జ్ ఎంపీపీ షేక్ జబీన్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశం మధ్యా హ్నం 2 గంటల 30 నిమిషాలకు ప్రారంబ మవుతుందని తెలిపారు. సమావేశంలో మండలంలో జరుగుతున్న అభి వృద్ధి పనులు చేపట్టవలసిన పనులను గురించి చర్చిస్తారని తెలిపారు. ఆహ్వానితులు, అధికారులు సమయపాలన పాటించి హాజరు కావాలని ఆయన కోరారు.

రంగ వల్లులతో గ్రామ పటాన్ని ప్రదర్శించిన విద్యార్థినులు

రైతుల అనుభవాలు పంచుకున్న విద్యార్థినులు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

నియోజకవర్గ పరిధి వట్టిచెరుకూరు మండలంలో బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఉన్న రైతులతో సోమవారం రైతులను కలిశారు. ఈ సందర్భంగా వారు సాగుతో ఉన్న వివిధ రకాల పంటలు పై గ్రామ రైతుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా గ్రామం లోని ప్రధాన రహదారులు, పంటలు, సమస్యలు, గ్రామ చరిత్ర, మెబిలిటి పంటలు, సమస్యలు ప్రభుత్వ కార్యాలయాలు తదితర అంశాల రంగవల్లుతో రోడ్డుపై తీర్చి దిద్దారు. కార్యక్రమంలో గ్రామస్తులు, రైతులు ఆసక్తిగా తిలకించారు. వారినిఅభినదినచారు.

కరిముల్లాను సన్మానిస్తున్న పాఠశాల యాజమాన్యం

ఎల్ఎంహెచ్ స్కూల్లో జాతీయ విద్యా దినోత్సవం

ప్రజాశక్తి - పెదనందిపాడు : మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని, జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా పెదనందిపాడు లయన్స్ మాంటిస్సోరి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు ముస్లిం ప్రముఖులకు సన్మానం చేశారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 11 సంవత్సరాలు కేంద్ర విద్యాశాఖ మంత్రిగా పనిచేసి, విద్యా రంగానికి ఎనలేని సేవలందించారని ఈ సందర్భంగా వక్తలు తెలియ జేశారు. పెదనందిపాడు డిప్యూటీ తహశీల్దార్ షేక్ కరి ముల్లా, ప్రముఖులు షేక్ హైదర్ అలీ, షేక్ హజరత్ అలీ, అబ్దుల్ మాజీద్ పాఠశాల యాజమాన్యం సన్మానం చేశారు. కార్యక్రమంలో యాజమాన్యం ముద్దన నగరాజకుమారి, దాసరి శేషగిరిరావు, నర్రా బాలకృష్ణ, ముద్దన రాఘవయ్య, ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

యాత్రికులకు ప్రసాదాలు పంపిణీ చేస్తున్న సేవా ట్రస్ట్ చైర్మన్ సాంబశివరావు

శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి ట్రస్ట్ వితరణ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో కార్తీక సోమవార పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం రాత్రి శ్రీ కాశి అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో యాత్రికులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు ప్రసాదాల పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలో పాపిశెట్టి నాగరాజు, పెరుమాళ్ళ సుబ్రహ్మణ్యం, రెడ్డి వీర రాఘవులు, శివరాం బాబాజీ, అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి, ఆలూరు ఉమామహేశ్వరరావు, వల్లంశెట్టి విజయ్, నంద్యాల గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదికలో ఏడు అర్జీలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్ :ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజల నుండి ఏడు అర్జీలు స్వీకరించినట్లు తెనాలి సబ్ కలెక్టర్ వి సంజన సింహ తెలిపారు. రెవెన్యూ సమస్యలపై నాలుగు, పంచాయతీ పరిధిలో రెండు, లా అండ్ ఆర్డర్ ఒకటి, డిటిఎఒ సమస్యలపై ఒక అర్జి స్వీకరించామని తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను త్వరలో పరిష్కరిస్తా మన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పాత కక్షల నేపథ్యంలో గొడవలు

తొమ్మిది మందిపై కేసు : ఎస్ఐ

ప్రజాశక్తి - కొల్లిపర

పాత కక్షల నేపథ్యంలో జరిగిన దాడి కేసులో నింది తులను అదుపులోనికి తీసుకున్నట్లు కొల్లిపర ఎస్సై కోటేశ్వరావు సోమవారం తెలిపారు. ఆదివారం సాయంత్రం బొమ్మువానిపాలెం ఇసుక రీచ్‌లో వైసిపి కార్యకర్తలు జరిపిన దాడిలో అదే గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త దూసరి రాజేంద్రప్రసాద్ గాయపడి గుంటూరు జిజిహెచ్‌లో చికిత్స తీసుకుంటున్నట్లు పాఠకులకు విదితమే. బాధితుడు తూ మాటి రాజేంద్రప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తొమ్మిది మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. నిందితులు దూసరి అనిల్, బాజీ దూసరి లక్ష్మయ్య, కిషోర్ దూసరి అంజి, చిన్నబాజీ లను అదుపులోనికి తీసుకొని మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నట్లు ఆయన తెలిపారు.

స్కేటింగ్ పోటీల్లో మంగళగిరి క్రీడాకారుల సత్తా

ప్రజాశక్తి - మంగళగిరి

పతకాలు సాధించిన విద్యార్థులు

రాష్ట్రస్థాయి 36వ స్కేటింగ్ పోటీల్లో మంగళగిరి క్రీడా కారులు మాత్రపు జెస్సిరాజ్, మాత్రపు జోయల్ ఆదర్శ్ సత్తా చాటారు. ఈ నెల 6 మంచి 11వ తేదీ వరకు స్థానిక మంగళగిరి లోని మున్సిపల్ స్కేటింగ్ పార్కులో జరిగిన ఈ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో జెస్సిరాజ్ మూడు (ఇన్ లైన్ విభాగంలో సిల్వర్, సోలో డాన్స్ విభాగంలో సిల్వర్, ఫిగర్ విభాగంలో బ్రాంచ్) పతకాలను సొంతం చేసుకుంది. అదే విధంగా జోయల్ ఆదర్శ్ రెండు (ఇన్ లైన్ విభాగంలో బ్రాంచ్, ఫిగర్ విభాగంలో బ్రాంచ్) పతకాలను సాధించాడు. వీరిద్దరూ మంగళగిరి లోని విక్టరీ స్కేటింగ్ అసోసియేషన్ అకాడమీలో గత కొన్నేళ్లుగా శిక్షణ పొందుతున్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులను ఏపీ స్కేటింగ్ సంఘం కార్యదర్శి థామస్ చౌదరి, చైర్మన్ పవన్ కుమార్, సీనియర్ కోచ్ సింహాద్రి లను సోమవారం అభినందించారు. కాగా జెస్సిరాజ్ ఇటీవల న్యూజిలాండ్‌లో జరిగిన ప్రపంచ స్థాయి ఆర్టిస్ట్ విషయానికి స్కేటింగ్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకం కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భాన్ని పుర స్కరించుకుని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

సాగు సాయం వెంటనే అందించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానం మేరకు తక్షణమే రైతులకు, కౌలురైతులకు సాగు సాయం వెంటనే అందజేయాలని ఆంధ్ర ప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జమలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖరీఫ్ పూర్తయి రబీ ప్రారంభమై నెల రోజులు గడిచిన ఇంతవరకు పెట్టుబడి సాయం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం మంగళగిరి తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంగా పి. జమలయ్య మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో అకాల వర్షాలు వల్ల లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బ తిన్నాయని నష్టపరిహారం మాత్రం నామాత్రమే అందిందని, కౌలురైతులకు అది కూడా దక్కలేదని ఈ నేపథ్యంలో ఖరీఫ్ తీసుకున్న అన్ని రకాల పంట రుణాలను మాఫీ చేసి రైతులను, కౌలు రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నాయకులు గుంటక సాంబిరెడ్డి, జవ్వాది సాంబశివరావు, జాలాది జాన్ బాబు, తుడిమెళ్ళ వెంకటయ్య పాల్గొన్నారు.

బాపూజి విద్యాలయంలో ధనుర్మాస ఉత్సవాలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ధనుర్మాస వ్రత మహోత్సవాలు డిసెంబర్ 16వ తేదీ నుండి జనవరి 13వ తేదీ వరకు మంగళగిరి మండలం ఆత్మకూరు బాపూజీ విద్యాలయం ఆవరణలో శ్రీ చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించనున్నట్లు సీతానగరం చిన జీయర్ ఆశ్రమం ఆధ్యాత్మిక వ్యాఖ్యత కూర్మనాథ ఆచార్యులు తెలిపారు. ఆత్మకూరు వై టి ఆర్ ట్రస్ట్ కార్యాలయంలో సోమవారం ధనుర్మాస వ్రత మహోత్సవాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కుర్మానాథ ఆచార్యులు మాట్లాడుతూ ధనుర్మాస వ్రతం ఆచరించడం వల్ల సకల ప్రాణి కోటికి సకల శుభాలు కలుగుతాయని అనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. వై టి ఆర్ ట్రస్ట్, బాపూజీ విద్యాలయం చైర్మన్ యర్రా కుల తులసీ రామ్ మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, అమరావతి రాజధాని అభివృద్ధి చెందాలని కోరుతూ బాపూజీ విద్యాలయం ఆవరణలో డిసెంబర్ 16వ తేదీ నుంచి జనవరి 13వ తేదీ వరకు ధనుర్మాస వ్రత మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వేద విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ మధుసూదనాచార్యులు, విజయ కీలాద్రి ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, ఆశ్రమ నిర్వాహకులు రఘునాథచార్యులు, న్యాయవాది నాగార్జున బాబు, తుల్లి మిల్లి రామకష్ణ, కొలుసు రాజా, త్రిపుర మల్లు సతీష్, బలరామ్ సేన, వికాస్ తరంగిణి నాయకులు రుక్మిణి ,కష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు విజయవాడ ఎంబివికెలో నూతన కౌలు చట్టం - సవరణలు - ప్రత్యామ్నాయాలు పై చర్చాగోష్టి

ప్రజాశక్తి - విజయవాడ

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం గతంలో వైసిపి ప్రభుత్వం తెచ్చిన పంట సాగుదారుల హక్కుల చట్టం-2019ని రద్దు చేసి దాని స్థానంలో ఆంధ్రప్రదేశ్ సాగుదారుల హక్కుల చట్టం-2024 తీసుకొస్తున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో 'నూతన కౌలుచట్టం -సవరణలు-ప్రత్యామ్నాయాలు'పై చర్చాగోష్ఠి నిర్వహిస్తున్నట్లు ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ, కార్యదర్శి ఎం.హరి బాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12వ తేదీ మంగళవారం ఉదయం పది గంటలకు విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే చర్చా గోష్టిలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, మాజీ మంత్రి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమ న్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఎపి కౌలు రైతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.శ్రీనివాసరావు, ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ మాధవరావు తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాయకులు కోరారు.

ప్రభావతికి పిహెచ్‌డి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని విద్యా విభాగం లో పరిశోధన చేసినందుకు ఎం. ప్రభావతికి పిహెచ్ డి డిగ్రీని అందజేసినట్లు రీసెర్చ్ అండ్ డెవల ప్మెంట్ సెల్ ఇంచార్జ కోఆర్డినేటర్ డాక్టర్ పి .సుధాకర్ తెలిపారు. ప్రభావతి 'ఇంపాక్ట్ అఫ్ ఫ్యామిలీ ఎన్విరాన్మెంట్ ఆన్ పర్సనల్ వాల్యూస్ అండ్ అకడమిక్ అచీవ్ మెంట్ ఆఫ్ ఇంటర్మీడియట్ స్టూడెంట్స్' అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. ఈమె పరిశోధనకు పర్యవేక్షకులుగా డాక్టర్ బి. శ్రీలత వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రభావతికి విభాగం అధ్యాపకులు, పరిశోధకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

పోస్టర్ విడుదల చేస్తున్న వీసీ తదితరులు

విజ్ఞాన్‌లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి-గుంటూరు

విజ్ఞాన్ యూనివర్సిటీ 2025-26 సంవత్సరానికి వివిధ కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదలైంది. సోమవారం వడ్లమూడిలోని వర్సిటీలో జరిగిన కార్యక్రమంలో వీసీ ప్రొఫెసర్ నాగభూషణ్ బీటెక్, బీఫార్మసీ, బీబీఏ, బీసీఏ, బీఎస్సీ, బీఏ ఎల్ఎల్‌బీ (హానర్స్), బీబీఏ ఎల్ఎల్‌బీ (హానర్స్), బీఎస్సీ (హానర్స్) అగ్రికల్చర్, ఫార్మ్-డీ అడ్మిషన్ల వీశాట్ నోటిఫికేషన్‌ను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీకి అనుబంధంగా ప్రారంభించిన విజ్ఞాన్స్ యూనివర్సిటీ హైదరాబాద్ క్యాంపస్‌లో విద్యార్థులకు విభిన్న కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. గుంటూరు బ్రాంచ్ వర్సిటీలో ఉండే బీటెక్ కోర్సులతో పాటు బీకామ్, బీఎస్సీ (సైకాలజీ), ఎమ్మెస్సీ (సైకాలజీ), ఎమ్మెస్సీ (ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ), ఎంటెక్, పీహెచ్‌డీ (సీఎస్ఈ, ఈసీఈ, మేనేజ్‌మెంట్, కెమిస్ట్రీ, ఫిజిక్స్, బయోటెక్నాలజీ, ఫార్మసీ) కోర్సులు అందజేస్తున్నామని పేర్కొన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ డీన్ అడ్మిషన్స్ డాక్టర్ కేవీ క్రిష్ణకిషోర్ మాట్లాడుతూ అన్ని విజ్ఞాన్ సంస్థలు, కార్యాలయాల్లో అందుబాటులో ఉంటాయని, 2025 ఏప్రిల్ 25లోగా దరఖాస్తులు అందించాలని, www.vignan.ac.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 2025 మార్చి 1 నుంచి ఏప్రిల్ 15 తేదీ వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు.వీశాట్‌లో తొలి 50లోపు ర్యాంకర్లకు 50శాతం, 51-200లోపు ర్యాంకర్లకు 25శాతం, 201-2000లోపు ర్యాంకర్లకు 10శాతం ఫీజు స్కాలర్‌షిప్ అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, డైరక్టర్ అడ్మిషన్స్ ఏ.గౌరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్లానిటోరియం షో తిలకించేందుకు వచ్చిన విద్యార్థులు

భాష్యం బ్లూమ్స్‌లో ప్లానిటోరియం షో

ప్రజాశక్తి-గుంటూరు : విద్యార్థులకు ఆచరణాత్మకంగా నేర్పించినప్పుడే ఏ విషయమైనా లోతుగా అర్థం అవుతుందని, ఆ దిశగా భాష్యం బ్లూమ్స్ కృషి చేస్తుందని భాష్యం బ్లూమ్స్ జెడ్ఈఒ వరలక్ష్మి అన్నారు. సోమవారం భాష్యం బ్లూమ్స్ ఆధ్వర్యంలో గుంటూరుకు చెందిన ఆస్ట్రోవిజన్ సంస్థ భాష్యం బ్లూమ్స్ సెకండరీ క్యాంపస్‌లో ప్లానిటోరియం షో ఏర్పాటు చేసి విద్యార్థులకు మన విశ్వం, గ్రహాలు, నక్షత్రాలు వాటి పనితీరు గురించి అవగాహన కల్పించారు. మూడు రోజుల పాటు ఈషో ఉంటుందన్నారు. సబ్జెక్టు పరంగా థీరిటికల్ నాలెడ్జితోపాటు, ప్రాక్టికల్ నాలెడ్జిని విద్యార్థులకు అందించటానికి ఈ షో ఎంతగానో సహకరిస్తుందన్నారు. కార్యక్రమంలో భాష్యం బ్లూమ్స్ ప్రైమరీ, సెకండరీ క్యాంపస్‌ల ప్రిన్సిపాల్స్ కవిత, గిరిజారాణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌కు ఫిర్యాదుల వెల్లువ

అర్జీదారులకు సర్వర్ కష్టాలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు అందించిన అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ అధికారులకు సూచించారు. సోమవారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ , సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ, డిఆర్ఓ ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీ కుమారి, గంగరాజు, గుంటూరు ఆర్డిఒ కే.శ్రీనివాస రావు ప్రజల నుండి 187 ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. కాగా అర్జీదారులను సర్వర్ సమస్య తీవ్ర అసౌకర్యానికి గురి చేసింది. అర్జీలు ఆన్‌లైన్‌లో నమోదు చేసిన తర్వాత, సర్వర్ పనిచేయలేదు. దీంతో అర్జీదారులకు రసీదులు ఇవ్వటం ఆలస్యమైంది. ఉదయం వచ్చిన వారు సైతం మధ్యాహ్నం రెండు, రెండున్నర గంటల వరకూ రసీదు కోసం వేచి చూడాల్సి వచ్చింది. వృద్ధులు, వివిధ రకాల సమస్యలతో వచ్చిన వారు వేచి ఉండటంతో వారికి ఇబ్బంది ఎదురైంది.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, జెసి తదితరులు

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం కార్మికులపై రాజకీయ వేధింపులు ఆపాలని, కొత్త మెనూ ప్రవేశ పెట్టేముందు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని, వంటకు కావా ల్సిన పదార్థాలు, సామాగ్రి అందించాలని కోరారు. పెరుగుతున్న నిత్యవసర ధరల వల్ల నిర్వాహకులు అప్పులు చేసి వండాల్సిన పరిస్థితి వస్తుందని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలన్నారు. యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.కె.షమీ మాట్లాడుతూ ప్రతి నెల జీతాలు ఇవ్వకపోతే కార్మికులు ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. దీపం పథకం కింద ఉచిత సిలిండర్లు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ద్రాక్షావలి, సుమతి, హేమ బిందు, ముక్తేశ్వరమ్మ పాల్గొన్నారు.

సిసిఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి పత్తి రైతుల్ని ఆదుకోండి

పెదనందిపాడు మండలం, నాగులపాడు మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్ కోరారు. ఈ సమస్యపై గ్రీవెన్స్‌లో రైతు సంఘం నాయకులు అర్జీ అందచేశారు. పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు క్వింటాకు మద్దతు ధర రూ.7,521 ఉన్నా ప్రైవేటు వ్యాపారులకు రూ.5వేలు కన్నా తక్కువకే అమ్ముకోవాల్సి వస్తుందన్నారు. రైతులు రూ.2500 నష్టపోతున్నారన్నారు. వెంటనే పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సమస్య నివారించాలన్నారు. పెదనందిపాడు, కాకుమాను మండలాలలో ఎరువుల కొరత నివారించాలని, రైతు సేవా కేంద్రాలలో ఎరువులు అందుబాటులో ఉంచాలని కోరారు. శనగ, మొక్కజొన్న విత్తనాలను 80శాతం సబ్సిడీపై అందించాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, నాయకులు నల్లమోతు రాజేంద్ర, గొల్లపూడి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలి..

గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం నాయకులు గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. ఖాళీగా ఉన్న అటెండర్, వాచ్‌మెన్ పోస్టులను విఆర్ఎలతో భర్తీ చేయాలని కోరారు. తహశీల్దార్ కార్యాలయాల్లో అటెండర్, వాచ్‌మెన్, కంప్యూటర్ ఆపరేటర్‌గా, డ్రైవర్లుగా పని చేస్తున్న విఆర్ఎలకు విఆర్ఒల వద్ద డ్యూటీ సర్టిఫికెట్ తెచ్చుకుంటేనే జీతం వేస్తున్నారని, అవి కూడా సక్రమంగా ఇవ్వట్లేదన్నారు. అలాగే అర్హులైన వారికి విఆర్ఓలుగా పదోన్నతి కల్పించాలని కోరారు. అలాగే విఆర్ఎలతో నిబంధనలకు విరుద్ధంగా ఎంఆర్ఒ ఆఫీసుల్లో చేయిస్తున్న అటెండర్, వాచ్‌మెన్, ఆఫీసు డ్యూటీలు రద్దు చేయాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో అధ్యక్షులు వి.బాజీబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.నాగుల్‌మీరా పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్నా.. పెండింగ్ వేతనాలు ఇప్పించండి..

గుంటూరు రూరల్ మండలం, తోకవారిపాలెంలో గ్రీన్ అంబాసిడర్‌గా పని చేసిన తనకు పెండింగ్ వేతనం ఇప్పించాలని దొడ్డా వసంతరావు అర్జీ అందచేశారు. కోవిడ్ సమయంలో అనా రోగ్యం బారిన పడిన తనకు 2020 ఆగస్టు వరకూ వేతనం ఇచ్చా రని, కాని 2021 ఏప్రిల్ 30 వరకూ పని చేశానని తెలిపారు. 8 నెలల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. దీనిపై పంచా యతీ వారిని ఎన్నిసార్లు అడిగినా ఇవ్వట్లేదని వాపోయారు. అనారోగ్యంతో బాధపడుతున్నానని, పెండింగ్ వేతనాలు ఇప్పించాలని కోరారు. గత వారం కూడా అర్జీ ఇచ్చినా స్పందన లేదని, ప్రస్తుతం ఎలాంటి నగదు జమ కాలేదని తెలియజేస్తూ బ్యాంకు ఖాతా జిరాక్స్ కూడా జత చేసినట్లు చెప్పారు.

పొలం ఆన్‌లైన్ చేయాలని మూడేళ్లుగా తిరుగుతూనే ఉన్నా..

పొలాన్ని ఆన్‌లైన్ చేయాలని కోరుతూ మూడేళ్ల నుండి కాకుమాను తహ శీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగు తున్నా సమస్య పరి ష్కారం కాలేదని పెదనంది పాడు మండలం, నాగుల పాడుకు చెందిన గొల్లపూడి సుబ్బారావు అర్జీ అందజేశారు. కాకుమాను మండలం కొమ్మూరు గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 474లో రెండు ఎకరాల పొలం ఉందని, 2011లో తన కుమార్తె మరణించడంతో మనమరాలు పేరు మీద రిజిస్టర్ చేయించామన్నారు. ఈ మధ్యకాలంలో చూసుకుంటే పొలం ఆన్లైన్‌లో కనిపించట్లేదన్నారు. గత మూడు సంవత్సరాల నుండి కాకుమాను తహ సిల్దార్ కార్యాలయం, కొమ్మూరు గ్రామ సచివాలయాల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరుగుతున్నా సమస్య పరిష్కారం కావట్లేదని, తన సమస్య పరిష్కరించాలని కోరాడు.

బి.ఆర్.స్టేడియంలో జిమ్ నిధులపై విచారణ చేయాలి

స్థానిక బిఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన హెల్త్ జిమ్‌కి చెల్లించే నగదు ఒకరి వ్యక్తిగత ఖాతాలోకి వెళ్తకుండా స్టేడియంకుగానీ, హెల్త్ క్లబ్ జిమ్ అకౌంట్‌కు అందే విధంగా చర్యలు తీసుకోవాలని గుంటూరు బాలాజీ నగర్‌కు చెందిన అనిల్‌కుమార్ అర్జీ అందచేశాడు. 1979లో కొంత మంది సీనియర్ క్రీడాకారులు అందరికీ జిమ్ అందుబాటులో ఉండాలని, దాతల ద్వారా స్టేడియం గేటు వద్ద జిమ్ ఏర్పాటు చేశారని, దానిని నామమాత్రపు ఛార్జీలు చెల్లించి క్రీడాకారులు అందరూ వినియోగించుకునే వారన్నారు. అయితే రెండేళ్ళ నుండి దుర్గాప్రసాద్ అనే వ్యక్తి స్టేడియంలో ఇదే జిమ్‌ను పేరు మార్చి స్టేడియం స్టేడియంకు సంబంధించిన భవనంలోకి మార్చి అప్పటి నుండి ఒక్కొక్క క్రీడాకారుడి నుండి రూ.400లు వసూలు చేస్తున్నాడని తెలిపారు. ప్రభుత్వ భవనంలో ఏర్పాటు చేసిన జిమ్‌కు సంబంధించిన నగదు వ్యక్తిగత ఖాతాలోకి వెళ్తం సరికాదన్నారు. జిమ్ నిధులపై విచారించి, స్టేడియం ఖాతాలోకిగానీ, జిమ్ అకౌంట్‌కు కానీ నగదు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇంటిని ముగ్గురు కుమార్తెలకూ పంచాలి

తండ్రి నుండి కుమార్తెలు అందరికీ సమానంగా దక్కాల్సిన ఇంటిని మా అక్క రత్నకుమారి అక్రమంగా తన కుమారుడు లీలా వెంకటసాయికుమార్ పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించిందని, మాకు న్యాయం చేయాలని గర్నెపూడి ధనలక్ష్మి గ్రీవెన్స్‌లో అర్జీ అందజేశారు. మానాన్నకు ముగ్గురు కుమార్తెలం అని, మా నాన్నకు గుంటూరు సీతమ్మ కాలనీలో వారసత్వంగా వచ్చిన 86 గజాల స్థలంలో రేకుల ఇల్లు ఉందన్నారు. ఆ స్థలం, ఇల్లు మా ముగ్గురికి సమానంగా దక్కాల్సి ఉండగా మా నాన్నను మభ్యపెట్టి మా అక్క రత్నకుమారి ఒక్కతే ఆమె కుమారుడి పేరుతో రిజిస్ట్రేషన్ చేయించిందన్నారు. కావున తమకు న్యాయం చేయాలని కోరారు.